


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 25-01-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 116 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# మీ కోసం ముగ్గురు సైనికులు పనిచేస్తున్నారు

- భాజపా హయాంలో జరిగుతున్న అవినీతి
- పెద్ద నోట్ల రద్దు వల్ల ప్రయోజనమేంటీ
- ప్రజలకు మోసం చేస్తున్న ప్రధాని మోదీ
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ



అమేథి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ భరోసా ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ ఉత్తర్రపదేశ్ ప్రజల కోసం ఏమీ చేయలేదని ఆయన విమర్శించారు. గురువారం అమేథిలోని సాలోన్ ప్రాంతంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో మాట్లాడిన రాహుల్ పలు విషయాల్లో మోదీపై విమర్శనాస్త్రాలు సంధించారు. సీబీఐ మాజీ డైరెక్టర్ ఆలోక్ వర్మను అంత హడావుడిగా ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. భాజపా హయాంలో అవినీతి జరిగిందన్నారు. చౌకీదార్ చోర్ హై అంటూ నినాదాలు చేశారు. పెద్ద నోట్ల రద్దు వల్ల సామాన్య ప్రజలే ఇబ్బందులు పడ్డారని, ధనవంతులు కాదని దుయ్యబట్టారు.

ఇటీవల కాంగ్రెస్ గెలిచిన ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లలో ఇప్పటికే హామీలు నెరవేర్చడం ప్రారంభించామని రాహుల్ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమేథిలో ఫుడ్‌పార్క్ వస్తుందని అన్నారు. మోదీ, యూపీ సీఎం యోగి దాన్ని నిరాకరించారని ఆరోపించారు. తరువాయి 2లో..

# ఎపి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పేడాడ రమణకుమారి బాధ్యతలు స్వీకరణ



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా విశాఖ నగరానికి చెందిన పేడాడ రమణకుమారి నియమిస్తున్నట్లు ఎఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతవరకు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలుగా సుంకరి పద్మశ్రీ స్థానంలో రమణకుమారి ఈ బాధ్యతలను చేపట్టారు. గురువారం విజయవాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి చేతుల మీదుగా ఆమె ఉత్వర్వుల పత్రాన్ని అందుకున్నారు. అనంతరం పలువురు రాష్ట్ర స్థాయి నాయకులు, తరువాయి 2లో..

# బీసీలే తెదేపాకు వెన్నెముక

## సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి: బీసీలే తెలుగుదేశం పార్టీకి వెన్నెముక అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఈనెల 27న తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో జయహో బీసీ సదస్సు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో పలువురు బీసీ సంఘాల నేతలు సీఎం చంద్రబాబును కలిశారు. బీసీ సదస్సు సన్నాహాలపై నేతలతో.. సీఎం చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. బీసీల అభివృద్ధికి మేధో మథనం కోసమే సమావేశం నిర్వహిస్తున్నా మని తెలిపారు. బీసీలకు గుర్తింపు ఇచ్చిన మొట్టమొదటి నేత ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. తెదేపా అధికారంలో ఉండటానికి కారణం బీసీలే అని చంద్రబాబు స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా అండగా ఉన్నది బీసీలేనని వ్యాఖ్యానించారు. కొన్ని వర్గాలు కొన్నిసార్లే తెదేపాకి ఓటు వేశాయి...కానీ బీసీలు ఎప్పుడూ ఆదరిస్తూ వచ్చారన్నారు. గత పాలకులు బీసీలకు ఫెడరేషన్లు పెట్టారే కానీ, ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా అవమానించా రన్నారు. వెనుకబడిన వర్గాల అండ ఉన్నంత వరకూ తెలుగుదేశం పార్టీని తరువాయి 2లో..

# 1 నుంచి కేంద్ర కొలువుల్లో 10% కోటా



దిల్లీ : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియమాకాల్లో ఫిబ్రవరి 1 నుంచి ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు 10 శాతం కోటా వర్తించనుంది. ఈ మేరకు కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారిక ఉత్తర్వులు వెలువరించింది. దీని అమలుకు సంబంధించిన విధివిధానాలను విడిగా వెల్లడిస్తామని తెలిపింది. ప్రస్తుతం రిజర్వేషన్ పొందుతున్న టువంటి షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, సామాజికంగా వెనుకబడిన తరగతుల కుటుంబాలు కాకుండా ఉన్నటువంటి వారందరూ ఈడబ్ల్యూఎస్ పరిధిలోకి వస్తాయని సామాజిక న్యాయ, సాధికారక మంత్రిత్వ శాఖ పేర్కొంది. అయితే, ఆయా కుటుంబాల వార్షిక ఆదాయం రూ.8 లక్షలకు లోబడి ఉండాలని తెలిపింది. దీంతో పాటు సదరు అభ్యర్థి కుటుంబానికి ఐదెకరాలు వ్యవసాయ భూమి ఉన్నా, 1,000 చదరపు గజాల నివాస స్థలం, గుర్తించిన మున్సిపాలిటీల్లో 100 లేదా 200 చదరపు గజాలు లేదా అంతకన్నా ఎక్కువ స్థల నివాస ప్లాట్ ఉన్నా వారు కోటా పరిధిలోకి రారని ఉత్తర్వులో వెల్లడించింది. విద్య, ఉద్యోగాల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10 శాతం కోటా కేటాయిస్తూ తీసుకువచ్చిన రాజ్యాంగ సవరణ( 124వ సవరణ) బిల్లుకు పార్లమెంట్ ఆమోదం పొందిన సంగతి తెలిసిందే.

# కాంగ్రెస్‌ను విమర్శించేస్థాయి వైకాపాకులేదు:రఘువీరా



అమరావతి: రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని చెప్తే.. జగన్ తన సొంత మీడియాలో కేవలం ఓట్లు చీల్చేందుకే పోటీ అంటూ దిగజారుడు కథనాలు రాస్తున్నారని ఏపీ పీసీసీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీనుద్దేశించి జగన్ సొంతమీడియా రాసిన కథనాలను ఉద్దేశించి జగన్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల సమయంలో భాజపాకు మద్దతు పలికినందుకు ఎంత ముట్టిందంటూ ప్రశ్నించారు. వైకాపా ఒక పిచ్చుక గువ్వలాంటి పార్టీ అని, ఆ పార్టీకి కాంగ్రెస్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు. హోదా ఇస్తామని చెప్పిన కాంగ్రెస్‌ను జగన్ నమ్మరు గానీ తరువాయి 2లో..

# గ్రూప్1,2 ఉద్యోగాలకు దరఖాస్తు గడువు పెంపు




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్-1, 2 ఉద్యోగాలకు దరఖాస్తు గడువును ఏపీ పీఎస్సీ పొడిగించింది. గ్రూప్-1 ఉద్యోగాలకు దరఖాస్తు గడువు ఫిబ్రవరి 7వరకు, గ్రూప్-2 ఉద్యోగాలకు దరఖాస్తు గడువును ఫిబ్రవరి 10వరకు పొడిగించారు. యూనిఫామ్ సర్వీస్‌లకు వయోపరిమితి పెంపు రీత్యా దరఖాస్తు గడువు పెంచినట్లు అధికారులు వెల్లడించారు.

# విశాఖ నౌకా పర్యాటకంలో కొత్త అధ్యాయం



విశాఖపట్నం: దేశంలో విహార నౌకాయానం వృద్ధికి ఉన్న అడ్డంకులను కేంద్రం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తోందని, దీని వల్ల గత నాలుగేళ్లలో పర్యాటక నౌకల రాక పెరుగుతుందని నౌకాయాన మంత్రిత్వశాఖ కార్యదర్శి గోపాలకృష్ణ వెల్లడించారు. దశాబ్దంన్నర క్రితం విహార నౌకాయానికి బీజం పడిందని, దీనికి అనుగుణంగా ముంబై పోర్టులో సదుపాయాలు వృద్ధి చెందాయన్నారు. కొచ్చిన్, చెన్నై, గోవా వంటి పోర్టుల్లో కస్టమ్స్ సహా ఇతర ఛార్జీల విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. తొలి విహార నౌక సిల్వర్ డిస్కవరర్ విశాఖ వచ్చిన సందర్భంగా ఆ నౌకను గోపాలకృష్ణ విశాఖపోర్టు ఛైర్మన్ ఎంటీ కృష్ణ బాబుతో కలిసి పరిశీలించారు. ఈ విహార నౌకలో వందమందికి పైగా విదేశీ పర్యాటకులు విశాఖ వచ్చారు. పోర్టులో ఈతరహా క్రూయిజ్‌ల రాక కోసం ప్రత్యేకంగా జట్టి నిర్మాణానికి కేంద్రం అనుమతి మంజూరు చేసినట్టు వెల్లడించారు. విశాఖకు ఈక్రూయిజ్ రాకతో నౌకా తరువాయి 2లో..

# ఘనంగా ఇంటర్మీడియట్ విద్య స్వర్ణోత్సవ వేడుకలు

- విద్యకు అధిక ప్రాధాన్యత, మౌళిక వసతుల కల్పన, నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో విజయాన్ని అందుకోవాలి
- ఉన్నత విద్యా శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు





విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రతి సంవత్సరం రాష్ట్ర బడ్జెట్‌లో అదనంగా 15 శాతం కేటాయిస్తున్నదని, రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఎ.యు కన్వెన్షన్ సెంటర్ బీచ్ రోడ్‌లో ఇంటర్మీడియేట్ విద్య స్వర్ణోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ బోర్డు ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్క అధికారులను, సిబ్బందిని అభినందిస్తూన్నానన్నారు. రాష్ట్రస్థాయిలో స్వర్ణోత్సవ వేడుకులను విశాఖలో నిర్వహించు కోవడం ఆనంద ంగా ఉందన్నారు. ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి మౌళిక వసతులు, టెక్నాలజీ, మంచి ఫాకల్టీ సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. ప్రపంచాన్ని, సమాజాన్ని మార్చే శక్తి ఒక్క విద్యకే ఉందన్నారు. నాణ్యమైన విద్య ఎక్కడ ఉంటుందో అక్కడే అభివృద్ధి ఉంటుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని భవిష్యత్తులో మంచి స్థాయిలో నిలవాలన్నారు. ఇంటర్మీడియేట్ విద్యా మండలి కమిషనర్ ఉదయలక్ష్మి మాట్లాడుతూ ఇంటర్మీడియేట్ విద్య మండలి 1968లో కొఠారి కమిషన్ ఇచ్చిన రికమండేషన్ ప్రకారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రాలలో 238 కళాశాలలను 40 వేల మంది విద్యార్థులతో ప్రారంభమైనదని, నేడు ఆంధ్ర రాష్ట్రాలలో 3,014 కళాశాలలో 10 లక్షల మంది విద్యార్థులతో విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. నాటికి, నేటికి విద్య వ్యవస్థలో సమూలమైన మార్పులు వినూత్నమైన రీతిలో తీసుకు రావడం జరిగిందన్నారు. ఆధునిక టెక్నాలజీ ఉపయోగం ద్వారా ఆన్‌లైన్ విధానంలో వ్యవస్థ నడుస్తున్నదన్నారు. పరీక్షలను జంబ్లింగ్ విధానంలో నిర్వహణ, సిసి కెమెరాలు, బయో మెట్రిక్ విధానం ద్వారా స్పాట్ వ్యాల్యుయేషన్ తదితరాలను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతున్నదన్నారు. భారతదేశంలో గల 48 బోర్డులలో ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియేట్ బోర్డు బెస్ట్ బోర్డుగా గుర్తించడం జరిగిందన్నారు. ఇంతటి ఘనత కలిగిన ఇంటర్మీడియట్ విద్య స్వర్ణోత్సవాలు చేసుకోవడం గర్వించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు శ్రీనివాసనాయుడు, ఎ.యు విసి ఆచార్య నాగేశ్వరరావు, అంబేద్కర్ యూనివర్సిటీ విసి రాంజీ, విద్యావేత్త, ఐఐటి ఛైర్మన్ పి.వి.ఆర్ మోహన్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ఎడ్వైజర్ చంగవెల్లి వెంకట్, ప్రాసమణి, రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాలల అధ్యాపకులు, సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# చిత్తశుద్ధిలేని ..మాటలేల? దేశం పార్టీపై వైసీపీ గరం...గరం



విజయనగరం: తెలుగుదేశం పాలనలో జిల్లాలో బిసి కులానికి చెందిన ఏకైక మంత్రి డా॥ కిమిడి మృణాళిని ఆపదవినుండి తొలిగించి వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అగ్రవర్ణాలకు చెందిన సుజయ్‌కృష్ణరంగారావును మంత్రిని చేసిన తెలుగుదేశం పార్టీ బీసిలను ఉద్ధరిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ జిల్లారాజకీయవ్యవహారాల సమ న్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చినశ్రీను) ఎద్దేవా చేశారు.గనులశాఖమంత్రి సుజయ్‌కృష్ణరంగారావు తన నియోజకవర్గంలో గల కీలకమైన మార్కెట్ కమిటీ చైర్మన్, షుగర్‌కేన్ డెవలప్‌మెంటు చైర్మన్‌పదవులు బీసిలకు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని శ్రీనివాసరావు నిలదీశారు.బుదవారం విజయనగరం తెలుగుదేశం పార్టీ నిర్వహించిన ఉత్తరాంధ్ర జిల్లాల బీసి సదస్సులో ప్రసంగించిన అశోక్, సుజయ్‌రంగారావులు బీసిలకుఅన్యాయం చేసిన వారేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు తన నియోజకవర్గంలో రోజుకి ఎంత మంది బీసిలను కలిసి వారి సమస్యలు పరిష్కరిస్తున్నారో తెలపాలని ఆయన డిమాండ్‌చేశారు. వీరా బీసిల సంక్షేమం కోసం మాట్లాడేదని శ్రీనివాసరావు ప్రశ్నించారు.తరచూ మహాకవి గురజాడ అప్పారావు సూక్తులు వల్లించే మాజీకేంద్రమంత్రి పార్లమెంటు సభ్యులు పూసపాటి అశోక్‌గజపతిరాజు 5కోట్ల మంది రాష్ట్ర ప్రజల ప్రభుత్వ ప్రతిపక్షనేత వై.యస్.జగన్ మోహన్‌రెడ్డిపై ప్రయోగించిన బాష తీవ్ర అభ్యంతరకమని శ్రీనివాసరావు ఖండించారు. రాష్ట్ర రాజకీయాలలో అత్యంత అనుభవం కలిగిన రాజవంశీకులు అశోక్‌గజపతిరాజుకి ఇది తగునా ఆయన నిలదీశారు.ప్రతిపక్షనేతగా నిరంతరం ప్రజల సమస్యలు, సంక్షేమం కోసం కష్టించి పనిచేస్తూ 63మంది శాసనసభ్యుల నాయకుడిగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డిని అశోక్ అమానుషంగా దూషించడం ఆయన విజ్ఞతకే విడిచి పెడుతున్నామన్నారు.దేశం పాలనలో అన్యాయానికి గురవుతున్న రాష్ట్ర ప్రజలను ఆదుకొనుటకు జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల సంక్షేమ కార్యక్రమాలు ప్రకటిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వాటిని తస్కరించి ఎన్నికల ముందు తన కార్యక్రమాలుగా ప్రకటించుకోవడం సిగ్గుచేటన్నారు.ఎటువంటి నిరూపితం కానీ నేరారోపణలు ఎదుర్కొంటున్న జగన్‌మోహన్‌రెడ్డిని 43వేల కోట్లరూపాయలుదోపిడీ దారుడని విమర్శిస్తున్న అశోక్‌గజపతిరాజు తన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయడుపైన 18 కేసుల విచారణను అడ్డుకుంటూ న్యాయస్థానాల నుండి స్టేలు పొందిన విషయం అశోక్‌కు గుర్తుకు రావక పోవడం విచారకరమని శ్రీనివాసరావు అన్నారు. సంక్షేమ ముఖ్యమంత్రిగా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన దివంగత డా॥ వై.యస్.రాజశేఖర్‌రెడ్డిని అశోక్ విమర్శించడం సబబు కాదన్నారు. వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి రానున్న ఎన్నికలలో ప్రజాభిమానంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని మజ్జి శ్రీనివాసరావు జోష్యం చెప్పారు.జిల్లాకు చెందిన అశోక్‌గజపతిరాజు నాలుగేళ్లు కేంద్రమంత్రిగా పనిచేసి ఈ జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమిటో తెలపాలన్నారు. జిల్లాకు ప్రకటించిన గిరిజన యూనివర్సిటీ, భోగాపురం విమానాశ్రయం, వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాలకు కేటాయించిన అభివృద్ధి నిధులు ఏమైనా తీసుకు వచ్చారా అని శ్రీనివాసరావు నిల దీశారు.విజయనగరం పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేటందుకు ఉపయోగపడే తారకరామ తీర్థసాగర్ పనులు ఏమైనా జరిపించారా అని ఆయన దుయ్యబట్టారు.జిల్లా ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం అనుభవించడం మినహా అశోక్ ప్రజలకు చేసిందేమిలేదని ఆయన తేల్చి చెప్పారు.సమావేశంలో పార్టీనాయకులు కె.వి.సూర్యనారాయణరాజు (పులిరాజు), ఎస్సీసెల్ రాష్ట్రనేత గర్బాపు ఉదయబాను, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

## ఎపి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పేడాడ రమణకుమారి బాధ్యతలు స్వీకరణ

మహిళా నాయకులు రమణకుమారికి శుభాకాంక్షలు తెలియజేశారు. పేడాడ రమణకుమారి విశాఖపట్నం నగరంలోని కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపడుతున్నారు. ఈమె 2014 ఎన్నికల్లో కంగ్రెస్ పార్టీ తరుపున పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టిన రమణకుమారి నగరాన్నికి రావడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకులు ఘన స్వాగతానికి ఏర్పాట్లు చేశారు.

## మీ కోసం ముగ్గురు సైనికులు పనిచేస్తున్నారు

భాజపా ఓట్లు అడగడానికి వస్తే.. మోదీ, యోగి ఏమీ చెయ్యలేదని చెప్పాలని రాహుల్ ప్రజలకు పిలుపునిచ్చారు. యూపీలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చే బాధ్యతను ప్రియాంకకు, సింధియాలకు అప్పగించానని రాహుల్ తెలిపారు. ఇప్పుడు మీ కోసం ముగ్గురు సైనికులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు తీసుకోగానే ప్రజల వద్దకు రావాలని ప్రియాంకను అడిగినట్లు రాహుల్ వెల్లడించారు. యూపీలో రాహుల్ తన సోదరి ప్రియాంక గాంధీని, జ్యోతిరాదిత్య సింధియాలను ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులుగా నియమించిన సంగతి తెలిసిందే.

## బీసీలే తెదేపాకు వెన్నెముక

ఏ శక్తి ఏమీ చేయలేదన్నారు. ఈ సందర్భంగా బీసీ నేతలు.. సీఎం చంద్రబాబుకు శాలువా కప్పి, గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ నౌకా పర్యాటకంలో కొత్త అధ్యాయం

పర్యాటకంలో కొత్త అధ్యాయం మొదలైందని పోర్టు ఛైర్మన్ కృష్ణబాబు వివరించారు. ఈయేడాది మరో రెండు క్రూయిజ్‌లు విశాఖకు రానున్నాయన్నారు. కొత్త జెట్టి నిర్మాణానికి డిజైన్లు ఖరారు దశలో ఉన్నాయన్నారు.

## కాంగ్రెస్‌ను విమర్శించేస్థాయి వైకాపాకులేదు:రఘువీరా

ఇవ్వం పొమ్మని చెప్పిన భాజపాతో దోస్తీ చేస్తున్నారని మండిపడ్డారు. ఏ పార్టీ మద్దతూ లేని కేసీఆర్ ప్రతిపాదించిన ఫెడరల్ ఫ్రంట్‌కు జగన్ మద్దతు పలుకుతున్నారన్నారు.

## 26న నారాయణం నరసింహమూర్తి జయంతి ఉత్సవం

విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీమద్రామయణ ప్రాంగణం సృష్టికర్త నారాయణం నరసింహమూర్తి జయంతి ఉత్సవం ఈ నెల 26వ తేదీ శనివారం ఉదయం జరుగనుందని, ఆ రోజు ఉదయం 9 గంటలకు విశేషపూజలు, వేదపఠనం, వేదాశీస్సులు ఉంటాయని, వేదపాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులుకు వస్త్రాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## 32 ఎంబిసి కులాలకు నాన్‌బ్యాంకు లింకెడ్ పథకం

విజయనగరం: ఆర్థికంగా వెనుకబడిన 32 ఎంబిసి కులాల వారికి నాన్‌బ్యాంకు లింకెడ్ పథకం క్రింద ఏపిఓబిఎంఎంఎస్ ద్వారా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు చేయడానికి ఈ నెల 25వ తదేఈ నుండి 29 వరకు ఆన్‌లైన్ ఓపెన్ చేయబడుతుందని అత్యంత వెనుకబడిన తరగతుల సంక్షేమ, అభివృద్ధి కార్పరేషన్ మేనేజింగ్ డైరక్టర్ బి.నాగభూషణం తెలిపారు.

## 26న గణతంత్రదినోత్సవానికి ఆహ్వానం

విజయనగరం: ఈ నెల 26 వ తేదీన స్థానిక పోలీస్‌గ్రౌండ్స్‌లో నిర్వహించే గణతంత్రదినోత్స వేడుకలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు విచ్చేసి దిగ్విజయం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ తెలిపారు. ఉదయం 9 గంటలకు జాతీయ పతాకావిష్కరణతోపాటు సందేశం, తదుపరి విద్యర్థుల విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలుప్రగతి శకటాల ఊరేగింపు ఉంటుందన్నారు.

## ప్రియాంక ఆగమనం శుభపరిణామం

విజయనగరం: ప్రియాంక గాంధీ ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు యడ్ల ఆదిరాజు మాట్లాడుతూ క్రియాశీలక రాజకీయాల్లోకి ఆమె రావాలన్న కాంక్ష కార్యకర్తల్లో ఉందని హర్షం వ్యక్తం చేశారు.

## దీవిస్ కంపెనీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ గ్రామంలో వున్న దీవిస్ కంపిని సమీపంలో వున్న ఏడు గ్రామ పంచాయితీల పరిది లో వున్న గ్రామాల్లో విద్యార్థులలో విద్య లో ప్రతిబ కనబర్చిన 96 మంది కి గురువారం కర్మాగారం లో ప్రతిబా పురస్కారాలు దీవిస్ కంపిని డైరెక్టర్ మధుసూదనరావు అందజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులో దాగివున్న ప్రతిభ ను గుర్తిస్తూ దీవిస్ ఒక దశాబ్దానికి పైగా ఉపకార వేతనాలు అందిస్తున్నారు. దీవిస్ ద్వారా ప్రతిబా పురస్కారాలు అందుకున్న ఎంతో మంది తమ జీవితాల్లోఉన్నత స్థానాల్లో స్థిర పడ్డారని అన్నారు.2018-2019 గాను 5,78 వేల రూపాయులు విలువైన స్కాలర్ షిప్ లు అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజరర్లు ఎల్,వి.రమణ,ఎ రమేష్ బాబు,డిజిఎం హేచ్ ఆర్ వై ఎస్ కోటేశ్వర రావు,దీవిస్ అదికారులుడి.సురేష్ కుమార్,ఇ.ఎస్.నాగరాజు, జీ.మాధురి, జే.వి.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ సేవలు శ్లాఘనీయం



విజయనగరం : జిల్లా ఎస్పీగా పనిచేసి ఉద్యోగోన్నతిపై విశాఖపట్నం రేంజ్ డిఐజిగా బదిలీ అయిన జి.పాలరాజుని గజపతినగరం వృద్ధమిత్ర సభ్యులు మరియు పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు జిల్లా పోలీసు కార్యాలయంలో , గురువారం నాడు ఘనంగా సన్మానించింది. గజపతినగరంకు చెందిన వృద్ధమిత్ర సభ్యులు మరియు పెన్షనర్స్ జిల్లా పోలీసు కార్యాలయంలో జి. పాలరాజుని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భగా జిల్లా ఎస్పీగా వృద్ధుల సంక్షేమానికి విశేషంగా కృషి చేసారని, ప్రతీ పోలీసు స్టేషనులో వృద్ధమిత్ర సమన్వయకర్తలను నియమించి, వారి సమస్యలను పరిష్కరించుటలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చారన్నారు. ఉద్యోగోతన్నతిపై విశాఖపట్నం రేంజ్ డిఐజిగా బదిలీ అయిన సందర్భంగా జి. పాలరాజును శాలువలు, పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బండపల్లి ఎస్సై పి.వరప్రసాద్, వృద్ధమిత్ర సభ్యులు పి. నీలకంఠేశ్వరరావు, ఈ. రాము నాయుడు, ఎస్. అప్పల నాయుడు,ఎం. రమణమూర్తి పంతులు, బి.ఎస్. పారో మరియు సిడగం రామ్మూర్తి పాల్గొన్నారు.

## ఈ నెల 30న అవంతీలో జాబ్ మేళా



భీమునిపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య శిక్షణా అభివృద్ధి సంస్థ మరియు అవంతి విద్యాసంస్థ ల సయుక్తంగా తగరపువలస అవంతీ ఇంజినీరింగ్ కళాశాల ల లో ఈ నెల 30 బుదవారం నిర్వహిస్తున్నట్టు అవంతీ విద్యా సంస్థల చైర్మన్ మరియు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే దేయం గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎ.పి ఎస్ ఎస్,డిఎఫ్ సంస్థ ద్వారా ప్రతీ జిల్లా లో అన్ని ప్రాంతాల అందు ఈ ఉద్యోగ మేళాలు నిర్వహిస్తుందని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలి అని తెలియ జేసారు. ఈ కార్యక్రమం లో కళాశాల జనరల్ సేక్రటరీ డాక్టర్ ఎం ప్రియాంక మాట్లాడుతూ ఈ నెల ముప్పయిన జరగబోవు ఈ మెగా జాబ్ మేళాకు సుమారు 20 మెగా కంపినీలు హాజరు అవు తున్నాయని వీటికి పదవతరగతి. ఐ.టి.ఐ. ఇంటర్, డిగ్రీ, బి.టే.క్, ఎం.బి.ఏ,డిప్లొమా అర్హత 2016, 2017,2018 సంవత్సరాలలో పూర్తి చేసిన యువతీ యువకులు అర్హులని తెలిపారు. ముందుగా www.qpssdc.in వెబ్ సైట్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలాగే జాబ్ మెళాకు ఉదయం తొమ్మిది గంటలకు హాజరు కావాలని అలాగే సర్టిఫికేట్ జెరాక్స్ తెచ్చు కోవాలని కోరారు.అనంతరం జాబ్ మేళా పోస్టల్ విడుదల చేశారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ గణేష్, డైరెక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ సంగీత, నృత్య పోటీలు

విజయనగరం : మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 28, 29 తేదీల్లో శాస్త్రీయ సంగీత, నృత్య పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. కేటగిరి-1లో 10వ తరగతిలోపు విద్యార్థినీ విద్యార్థులకు విడివిడిగా ప్రథమ. ద్వితీయ, తృతీయ బహుమతులుంటాయని అలాగే సీనియర్స్ విభాగం (ఇంటర్..డిగ్రీ) వారికి కూడా విడివిడిగా ప్రథమ. ద్వితీయ, తృతీయ బహుమతులుంటాయని తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచినవారు విజయనగరం (08922-223751)కు సంప్రదించాలని తెలిపారు.

## మెరుగు నాగార్జునని సన్మానించిన కొండా రాజీవ్ గాంధీ



విశాఖపట్నం: ఉత్తరాంధ్ర జిల్లాల వైస్సార్సీపీ ఎస్సీ విభాగం రీజినల్ కోఆర్డినేషన్ సమావేశం విశాఖ వైస్సార్సీపీ ఆఫీసులో నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన మాజీ ఎస్సీ కమీషన్ చైర్మన్ మరియు ప్రస్తుత వైస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ మెరుగు నాగార్జున గారిని విశాఖ వైస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ కలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండా రాజీవ్ గాంధీ యువజన విభాగం తరుపున మెరుగు నాగార్జునని ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్ వెస్లీ మాజీ కార్పొరేటర్ బాబ్జి , ఎస్సీ విభాగం కోఆర్డినేషన్ కమీటీ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్ బాబు, ఎస్సీ విభాగం పార్లమెంట్ అధ్యక్షుడు రెయ్యి వెంకటరమణ,ఎస్సీ విభాగం నగర అధ్యక్షుడు బోణి శివ రామకృష్ణ, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి నల్ల రవికుమార్, ఎస్సీ విభాగం పార్లమెంట్ సెక్రటరీ జాన్ విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా గెలుపుకు కృషి చేయాలి

### బ్రాహ్మణ కార్పోరేషన్ డిఎల్ఓ సాంబశివరావు



కాకినాడ :రానున్న సాధారణ ఎన్నికలు సమీపిస్తున్నందున తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,సేవామిత్రుల పార్టీ గెలుపునకు కృషి చేయాలని బ్రాహ్మణకార్పోరేషన్ డిఎల్ఒ,తెలుగుదేశం నాయకులు డిహెచ్‌వి సాంబశివరావు పిలుపునిచ్చారు.పార్టీ మండల స్థాయి నాయకులతో గురువారం ఆయనయ సమావేశ మయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్ ఆర్థిక కష్టాలలో ఉన్నప్పటికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి విజయవంతంగా అమలు చేసారన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం మరలా అధికారంలోనికి రావలసిన చారిత్రక అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఎన్నికలు మరో 100 నుండి 120 రోజులలో జరుగనున్నందున ఇప్పటి నుండే పార్టీ శ్రేణులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరచి గెలుపునకు కృషి చేయాలన్నారు. గ్రామీణ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి గెలిచిన ప్రతీసారీ చంద్రబాబు అధికారంలో ఉన్నారని మరోమారు గెలు పొందిహ్యాట్రిక్ సాధిస్తారని ధీమా వ్యక్తం చేసారు.సేవా మిత్రలు చురుకుగా పని చేయాలన్నారు.తటస్థులను గుర్తించి వారి ఇళ్లకు సాధికార మిత్రలను తీసుకొనివెళ్ళి తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరించి పార్టీకి ఓటువేసేలా ప్రోత్సహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 111పథకాలు అమలు చేస్తుందని వాటిని ప్రజలకు తెలియజేయాలని కోరారు.మండల పార్టీ అధ్యక్షులు రేవు వెంకన్న మాట్లాడుతూ పిబ్రవరి 1నుండి ఫించన్లు తీసుకొనేందుకు వచ్చిన వారికి పార్టీ పరంగా భోజనాలు పెట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా బూత్ కన్వీనర్‌లకు ఓటర్ జాబితాలను అందజేసారు. ఈకార్యక్రమంలో పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు ఎం.ఎ.స్వామి,మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు,ఉప్పల ప్రసాదరావు,పితాని సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## హరికథలను పాఠ్యాంశంగా పెట్టాలి: చిత్రనటి పడాల కళ్యాణి



విజయనగరం: నానాటికి సాంప్రదామ కళలకు ఆదరణ కనుమరుగు అవుతూ మన సంస్కృతి సంప్రదాయాలను దూరం చేస్తున్నారని అందులో భాగమైన హరికథను ప్రోత్సహించి పాఠ్యాంశాల్లో పెట్టాలనిశ్రీఆదిభట్ల శ్రీకళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు, ప్రముఖ టి.వి., చలచచిత్ర నటి నంది అవార్డు గ్రహీత పడాల కళ్యాణి కోరారు. స్థానిక శంకరమఠంలో గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ...

అన్ని కళలకు సమాన ప్రాతినిధ్యం ఉన్నా హరికథని ఇప్పటికీ సాంప్రదాయ కళగా కాకుండా జానపద కళగా చెప్పడం చాలా శోచనీయమన్నారు. ఏ జాబితాలోకి వస్తుందో కూడా తెలుసుకోలేకపోవడం దరదృష్టమన్నారు. ఈ సందర్భంగా ఆమె శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణ దాసు 74వ వర్ధంతి సభల్లో భాగంగా అష్టోత్తర శత హరికథా గానామృత వైభవం పేరిట కార్యక్రమాలను ఈ నెల 25వ తేదీ నుండి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 25 వతేదీ నుంచి మే 12వ తేదీ వరకు అన్ని జిల్లాల్లో ప్రతిరోజూ హరికథా గానామృత కార్యక్రకమాలు ఒకే సారి నిర్వహిస్తున్నామని తెలిపారు. విజయనగరంలో 10 రోజులు, శ్రీకాకుళంలో 10 రోజులు, విశాఖలో 10 రోజులు, కాకినాడలో 5 రోజులు, రాజమండ్రిలో 7 రోజులు, భీమవరంలో 5, ఏలూరు, 5, ఒంగోలు 5, నెల్లూరు 5, గుంటూరు 5, తిరుపతి 11 విజయవాడ10 కార్యక్రమాలుంటాయన్నారు.

ఇకపై హరికథలో ప్రసిద్ధులైన వారికి పద్మశ్రీలు ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.అచ్చిరెడ్డి, కాశీవిశ్వేశ్వరరావు, కాపుగంటి ప్రకాష్, ఏ. వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# అరకు ఆసుపత్రిలో మెరుగైన వైద్యం కరువు



అరకులోయ : అరకులోయ ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్యం గిరిజనులకు సక్రమంగా అందడం లేదని అలగే సరైన వైద్య పరికరాలు లేవని సి.పి.ఎం పార్టి కేంద్ర కమిటీ సభ్యులు వి.శ్రీనివాసరావు సి.పి.ఎం బృందం కలసి అరకులోయ ఏరియా ఆసుపత్రిలో పర్యటన చేశారు.అరకులోయ ఆసుపత్రిలో 13 మంది వైద్యులు ఉండాల్సి ఉండగా 3 వైద్యులు మాత్రమే ఉన్నారని గైనికాలాజిస్ట్ సూపర్ స్పెషాలిటీ జనరల్ సర్జన్ చిన్న వైద్యులు లేరని చిన్న పిల్లలకు స్కానింగ్ మిషన్ లేదని ఎమర్జన్సీకి సంబంధించిన అత్యవసర విభాగం లేదని ఎమర్జన్సీ కేసులన్నీ విశాఖ కె.జి.ఎచ్ కు పంపుతుంటే మార్గ మద్యం ప్రయాణంలో అనేక మంది చనిపోతున్నారు అని అన్నారు అంబులెన్స్ లేదు డ్రైవర్ లు లేరు అలగే రోగులకు పౌష్టిక ఆహారం లేదు 100 పడకల నుండి 150 పడకలకు పెంచుతున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం పత్రిక ప్రకటనకె పరిమితం అయ్యింది అని సి.పి.ఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాధ్ రాష్ట్ర సభ్యులు కిల్లో.సురేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఉమామహేశ్వరరావు మండలం నాయకులు పొద్దు.బాల్ దేవ్ చిన్నబాబు మగ్గన్న రామన్న తదితరులు పాల్గొని ఏరియా ఆసుపత్రి గురువారం నాడు పరిశీలించడం జరిగింది.

# తల్లిదండ్రులు లేని అనాధ విద్యార్ధినికి చేయూత



అనాధ విద్యార్ధికి బట్టలు పంపిణీ చేస్తున్న దృశ్యం

సబ్బవరం : తల్లిదండ్రులు లేని అనాథ విద్యార్ధినికి మధర్ ఛారిటబుల్ చేయూతనందించింది. కోరుపాడు మండలంలో ఉన్న సూదివలస గ్రామంలో మధర్ ఛారిటబుల్ ఆధ్వర్యంలో నిరుపేద అనాథ బాలిక వారాది రాజేశ్వరికి బట్టులు పంపిణీ చేయడం జరిగింది. సంధీప్ రెడీమేడ్ గార్మెంట్స్ యజమాని పల్ల తాతారావు ఆర్ధిక సహాయంతో సబ్బవరం మథర్ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా పంపిణీ చేయడం జరిగింది. వారాది రాజేశ్వరికి ఆరు జతల బట్టలు, రెండు దుప్పట్లు ట్రస్టు ద్వారా అందించారు.

ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా అనాధలకు మా ట్రస్టు చేయూత నిందిస్తుందని తెలిపారు.

సేవ చేయడమే మా ధ్యేయమని, సేవా మార్గమును ఎంచుకున్నందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందని ట్రస్టు అధ్యక్షుడు వేదూరి సత్యగంగరాజు మాస్టారు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, ఏటి చైతన్య సాయి భారతి, సెక్రటరీ శివ, దేవి, రమణ, నరేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు నవరత్నాలు



విశాఖపట్నం : ఆరిలోవ 40 గజాలు పరిసర ప్రాంతాల్లో గురువారం గడప గడపకు నవరత్నాలు కార్యక్రమంలో మన తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త శ్రీనివాస్ వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు స్వయంగా కలసి నవరత్నాలుతో రూపొందించిన కర పత్రాలు ను ప్రజలకు అందజేశారు. స్థానికంగా ఉన్న ప్రజలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అన్నివిధాలా వైఫల్యం చెందిందని , రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నపుడు అందరికి సమన్యాయం జరిగిందని ఇప్పుడు కేవలం అధికార పార్టీ వారికి మాత్రమె పధకాలు అమలు అవుతున్నాయి తెలి పారు. ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇవ్వాలని అందరికి మీరు కోరుకున్న అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక భూత్ అధ్యక్షుడు పొలారావు మరియు వార్డ్ నాయకులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వివేకానందలో జాతీయ బాలికా దినోత్సవం

## మహిళా చట్టాలపై అవగాహన ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు



విశాఖపట్నం : స్థానిక శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థలలో గురువారం జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. విద్యాసంస్థల ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ డాక్టర్ ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం ఎక్కడో ఒకచోట బాలికలు, మహిళలపై దాడులు జరుగుతున్న ఘటనలు వెలుగు చూస్తూనే ఉన్నాయన్నారు. ముఖ్యంగా లైంగిక వేదింపులు, దాడులు నిత్యకృత్యమైందన్నారు. ఈ వేదింపులు, దాడుల నుంచి రక్షణ పొందేందుకు బాలికలు, మహిళలకు అండగా అనేక చట్టాలు అమల్లోకి వచ్చాయన్నారు. సమాజంలోని అసమానతలను తొలగించడానికి, సామాజిక సమతుల్యాన్ని కాపాడడానికి బాలికలను సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారికి రక్షణగా లింగనిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, వరకట్న నిషేధ చట్టం , గృహ హింస నిరోధక చట్టం, నిర్భయ చట్టాలపై రఘురామ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా వివేకానంద విద్యార్థులు జగ్గంపేట మెయిన్ రోడ్డులో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సారే ఊరేగింపు



అనకాపల్లి : పట్టంణలోని గవరపాలెం గౌరీ పరమేశ్వరుల సారే ఊరేగింపు బుధవారం సాయంత్రం ఘనంగా జరిగింది. పెద్ద ఎత్తున మహిళలు పిండి వంటలతో ఈ సారే ఊరేగింపులో పాల్గొన్నారు. అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ సతీమణి విజయలక్ష్మి, కుటుంబ సమేతంగా విచ్చేసి, సారే ఊరేగింపును ప్రారంభించారు. ముందుగా గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. వారికి కమిటీ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేసారు. అనంతరం అనకాపల్లి పురవీధుల్లో సారే ఊరేగింపు జరిగింది. వివిధ రకాల పిండి వంటలతో పాటు పండ్లు, చెరుకు గెడలు, కూరగాయలు, కుంకుమ, పసుపుతోపాటు, రకరకాల వస్తువులతో సుమారు 1000 కి మంది పైగా, మహిళలు సారేలతో ఊరేగింపులో పాల్గొన్నారు. శతకం పట్టు ఆలయం నుండి వివి రమణ వీధి గుండా చినరామస్వామి కోవెల సంతబయల గంగిరేవిచెట్టు, అగ్గిమర్రిచెట్టు, వేగి వీధి, చింతావారి వీధి గుండా మెయిన్‌రోడ్‌కు చేరుకుని వన్‌వే ట్రాఫిక్ మీదుగా, పరమేశ్వరీ పార్క్ గుండా, తిరిగి ఆలయం వద్దకు ఊరేగింపు చేరుకుంది. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఆలయ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, కొణతాల శ్రీనివాసరావు కొణతాల మురళీకృష్ణ, దాడి కృష్ణ, బుద్ద భూలోకనాయుడు, కెప్టెన్ అప్పారావు, కాండ్రేగుల విశ్వేశ్వరరావు, వివి రమణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏపీ లో సీఎం చంద్రబాబు నాయుడు ఆటోలకు వివిధ పన్నులు రద్దు చేయడం పై గురువారం విశాఖలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యములో వందలాదిమంది ఆటో డ్రైవర్స్‌తో కృతజ్ఞత ర్యాలీగా జగదాంబ జంక్షన్ నుంచి జ్ఞానాపురం వరకు నియోజకవర్గంలో జరిగింది. టీడీపీ నాయకులు సాయి బలరాం, సీఎం రమణ, దానేశ్, బాపూ ఆనంద్, రామానంద్, పొడుగు కుమార్, అల్లూరి సత్యనారాయణరెడ్డి, నాగేంద్ర, శ్రీను, పరదేసి, రామరాజు, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డ్రైవర్స్ డే

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



పరవాడ: యాభైఆరోవ వార్డు లంకెలపాలెంజంక్షన్‌లో పరవాడ రహదారిలో గురువారము డ్రైవర్స్ డే సందర్భంగా లంకెలపాలెం, పార్మాసీటీబస్ డ్రైవర్స్ మరియు క్లీనర్స్ అసోసియేషన్ అద్వర్యంలో ఉచితవైద్యశిభరము నిర్వహించారు. ఈ ఉచిత వైద్యశిబిరానికి విశేషస్పందన లభించింది. సుమారు యాభై మంది డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వైద్యపరీక్షలు (బిపి,షుగర్, అర్థో మరియు జనరల్ వైద్యపరీక్షలు చేయించుకున్నారు.

ఈ వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులు అందజేసారు. ఏషియన్ పేయింట్స్ సంస్థకు చెందిన వైద్యులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. ప్రతినెల రెండు రోజులు క్రమం తప్పకుండా వైద్యసేవలు అందిస్తారని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లంకెలపాలెం, పార్మసిటీ బస్ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు టి.శ్రీనువాసురాజు, యస్.ఈశ్వరావు, ఎమ్.అప్పల రాజు, ఎ.కృష్ణా రావు, ఎ.నాగేశ్వరావు, ఎమ్.హరిబాబు, జె.నర్సింహ రావు, డి.అప్పారావు, శివకుమార్, బి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# గవరపాలెం గౌరమ్మ ఉత్సవాన్ని జయప్రదం చేయాలి



అనకాపల్లి : పట్టణంలోని గవరపాలెం గౌరీ పరమేశ్వరుల ఉత్సవాన్ని జయప్రదం చేయాలని, ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు విజ్ఞప్తి చేసారు. గురువారం స్దానిక భీశెట్టి అప్పారావు కళ్యాణ మండపంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న శనివారం (27) అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించడం జరుగుతందన్నారు. ఉదయం నుండి భక్తుల సందర్శనార్ధం ప్రత్యేక ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ పార్లమెంట్ సభ్యులు అవంతి శ్రీనివాసరావు మంత్రి గంటా శ్రీనివాసరావు, మరో మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు, కొణతాల రామకృష్ణ, తదితరులు ముఖ్య అతిధులుగా హాజరై ఉత్సవాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ఈసందర్భంగా అనేక నేలవేషాలు, స్టేజీ ప్రోగ్రా ములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పురప్రజల సహకారంతో సుమారు 50కి పైగా స్టేజీ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శనివారం మద్యా హ్నం నుండి అమ్మవారి ఊరే గింపు పురవీధుల్లో జరుగుతుందని చెప్పారు. పట్టణ పోలీసులతో పాటు, జీవీఎంసీ అధికారులు ఉత్సవానికి అందిస్తున్న సహకారంపట్ల కృతజ్ఞత లు తెలియజేసారు. ఆలయాన్ని పూలతో అలంకరించడం జరిగిందన్నారు. రాత్రి 12 గంటలకు పరమేశ్వరీ పార్క్ వద్ద, బాణాసంచా కాల్చడం జరుగు తుందన్నారు. ఆది వారం తెల్లవారే వరకు ఉత్సవం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలు ఉత్సవం ప్రసాంతంగా జరిగేందుకు సహకరించాలని కోరారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిం దని అనకాపల్లి డిఎస్పీ ఆద్వర్యంలో భద్రతా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో కొణతాల మురళీ కృష్ణ, కొణతాల శ్రీనివాసరావు, కొణతాల ప్రసాద్, దాడి కృష్ణ, పివి రమణ, స్దానిక యువకులు పాల్గొన్నారు.

# జివిఎంసి బడ్జెట్ 2019-20

## అంచనాలు-ప్రజలపై భారాలు - సేవలు ప్రైవేటీకరణ



విశాఖపట్నం : 2019-20 ఆర్ధిక సంవత్సరంలో 3834 కోట్లు ఆదాయం వస్తుందని, 3740 కోట్లు ఖర్చు పెట్టాలని జివిఎంసి బడ్జెట్‌ను రూపొందించింది. ఈ లెక్కలు పూర్తిగా అతి అంచనాలు ప్రజలను మోసగించటకు, అలాగే ఈ బడ్జెట్ చూపించిన ప్రకారం ఆస్థిపన్ను, నీటి ఛార్జీలు 50 శాతం పైబడి పెరుగు తాయి. అలాగే చెత్తసేకరణ, భూగర్భ డ్రైనేజీ ఛార్జీలు భారీగా ప్రజలపై వడ్డిస్తారు. అనేక రకాల పౌరసేవలుకు యూజర్ ఛార్జీలు వసూలు చేయడం, వాటిని ప్రైవేటీకరించాలనేది బడ్జెట్ సారాంశంగా ఉంది విద్యపై కేటాయిం పులు కేవలం 1.2 శాతం మాత్రమే. డిస్పెన్సరీలు ప్రైవేటీకరించారు. సామాజిక అభివృద్ధికి నిధులు నామమాత్రంగానే కేటాయించారు. మురికి వాడల అభివృద్ధికి 40 శాతం నిధులు కేటాయించాలి. ఈ బడ్జెట్ దీనిని విస్మరించింది. నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కేటాయింపు కూడా చాలా తక్కువ. కేవలం స్మార్ట్‌సిటీ, స్వచ్ఛభారత్ మిషన్ వంటి భారీ ప్రాజెక్టులకు మొత్తం వ్యయంలో 1/3 వంతు ఖర్చు చేస్తున్నారు. ఇప్పటికే జివిఎంసికి 400 కోట్లు పైబడి అప్పు ఉంది. ఈ బడ్జెట్‌లో 170 కోట్లు బాండ్స్ రూపంలో అప్పు తీసుకరావాలని నిర్ణయిం చారు. ఇది ప్రజలకు వ్యతిరేకం. గడిచిన 5 ఏళ్ళలో జివిఎంసి బడ్జెట్ ఆదాయం 1500 కోట్లు ఎప్పుడూ రాలేదు. 2018 డిసెంబర్ చివరికి వచ్చిన ఆదాయం కేవలం 1000 కోట్లులోపే. ఈ వాస్తవాల్ని కప్పిపుచ్చి ప్రజలకు జివిఎంసి రంగుల బడ్జెట్ చూపించింది. ఈ బడ్జెట్‌ను సిపిఐ(ఎం) గ్రేటర్ విశాఖ నగర కమిటీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని కార్యదర్శి బి.గంగారావు తెలిపారు.

# టాలెంట్ హంట్ సాంస్కృతిక పోటీలు

విశాఖపట్నం : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాకారులు మరియు ప్రజలలో ఉన్న ప్రతిభా పాటవాలను బయటకి తీసే ప్రయత్నంగా పెందుర్తి, సుజాతనగర్‌లో గల బి.హెచ్.పి.వి.కాలనీ కమ్యూనిటీ హాలు నందు వివిధ సాంస్కృతిక పోటీలను నిర్వహించదలచినాము.

ఈ పోటీలు 26వ తేదీ ఉదయం 8:30 గంIIలకు ప్రారంభించడం జరుగుతుంది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కోలాటం, జానపదం, కూచి పూడి, భరతనాట్యం, వెస్టరన్ డాన్స్, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు జరుగు తాయి. అదే రోజు సాయంత్రం నిర్వహించే బహుమతి ప్రధానోత్సవ సభలో రాష్ట్ర మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం కైవసం చేసుకున్న వారికి బహుమతులను అందజేస్తారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంస పత్రములు అందజేయడం జరుగు తుంది. నగరానికి చెందిన వివిధ సాంస్కృతిక రంగ ప్రముఖులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తారు. పాల్గొనదలచిన వారు ఈ నెల 25వ తేదీలోపుగా తమ పేర్లను ఈ దిగువ సెల్ నెంబర్లు 9848582829, 9966485335, 99122 93451 ద్వారా నమోదు చేసుకొనగలరు.

# ధర్మ సాగరంలో అతి సుందరంగా కొలువుదీరిన పార్కు

## నీలం పేటలో ప్రారంభానికి సిద్ధంగా పంచాయతీ కార్యాలయం



నర్సీపట్నం : ధర్మసాగరం గ్రామంలో మరింత ఆహ్లాదకర వాతావరణం కొరకు పార్కును తీర్చిదిద్దుతున్నామని సీనియర్ టిడిపి నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు, పోలింగ్ బూత్ కన్వీనర్ అప్పలనాయుడు అన్నారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, గ్రామంలోని ప్రజలందరూ ఎందుకు మంచి వాతావరణం సమకూర్చేందుకు వీలుగా బుద్దుని విగ్రహం పై ఫౌంటెన్, గార్డెన్ , లైట్లు,బల్లలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ నిధులకు తోడు మరి కొన్ని నిధులను వెచ్చించి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

దీనిని త్వరలోనే ప్రారంభించి ప్రజలకు అంకితం చేస్తామన్నారు. నీలం పేటలో జన్మభూమి కమిటీ నాయకులు బోళెం వెంకునాయుడు మాట్లాడుతూ అతి త్వరలో పంచాయతీ కార్యాలయం ప్రారంభిస్తా మన్నారు. మంత్రి అయ్యన్న పాత్రుడు సమయాభావంకై ఎదురు చూస్తున్నారు. టిడిపి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు లేదన్నారు.

# విజయభాను సంపాదకీయం

## సమస్యల్లో సదస్సు

సమకాలీన ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధానాల కోసం ప్రపంచ ఆర్థిక వార్షిక సదస్సు-2019 స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రారంభమైంది. కానీ సదస్సు ప్రపంచాన్ని పీడిస్తున్న సమస్యలను ఏ మేరకు తీర్చగలదనే ప్రశ్న ఎదురవుతున్నది. ఈ నెల 22న ప్రారంభమైన ఈ సదస్సు 25వ తేదీ వరకు ఐదు రోజులు సాగుతుంది. ప్రపంచవ్యాప్తంగా మూడు వేల మంది ప్రతినిధులు హాజరవుతారు. వంద ప్రభుత్వాలు, వెయ్యి ప్రఖ్యాత కంపెనీ లు కూడా ఈ సదస్సులో భాగస్వామ్యవుతున్నాయి. ఈసారి డిజిటల్ విప్లవం, వాతావరణ మార్పు, నాలుగవ పారిశ్రామిక విప్లవానంతరం ప్రపంచం ముందున్న సమస్యలు, సవాళ్లను ప్రధానంగా చర్చించాలని నిర్ణయించారు. కానీ ప్రధాన దేశాల భాగస్వామ్యంతో సాగాల్సిన ఈ సదస్సు ఈసారి కళ తప్పిందనే చెప్పాలి. అమెరికా, గ్రేట్‌బ్రిటన్, ఫ్రాన్స్ లాంటి అభివృద్ధి చెందిన దేశాలతోపాటు ఆసియా నుంచి అతి ప్రధానమైన చైనా, భారత్ కూడా హాజరుకావటం లేదు. స్వేచ్ఛా మార్కెట్ విధానాలు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించవలసిన తరుణంలో ప్రధాన దేశాలే సదస్సుకు అంత ప్రాధాన్యమివ్వకపోవడం గమనార్హం. ప్రపంచ ఆర్థికస్థితిగతులు, ఎదురవుతున్న సవాళ్ల నేపథ్యంలో ప్రపంచ ఆర్థిక ఫోరం ప్రాధా న్యం మరింత పెరిగింది. ఈ మధ్య అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్ తదితర దేశాల్లో జరుగుతున్న ప్రజాందోళనలు దీనికే అద్దం పడుతున్నాయి. కొంతకాలంగా అమెరికా సహా అభివృద్ధి చెందిన యూరప్ దేశాలన్నీ స్వీయ రక్షణ విధానాలను అనుసరించటంతో ప్రపంచీకరణ విధానాలు ప్రశ్నార్థకంగా మిగిలాయి. యూరోపియన్ యూనియన్ నుంచి బ్రిటన్ వైదొలుగటం, అమెరికా స్వీయరక్షణ విధానాలతో ఎగుమతులు, దిగుమతుల పై ఆంక్షలు విధించటం లాంటి చర్యల వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడుతున్నది. ఫ్రాన్స్‌లో ప్రజలంతా రోడ్లపైకి వచ్చి ప్రభుత్వ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా నెలల తరబడి ఉద్య మిస్తున్నారు. ఇంధన ధరలు తగ్గించాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. 2019 సాధారణ ఎన్నికల సన్నాహాలు, ప్రచార పనుల కారణంగా ప్రధాని మోదీ దావోస్ సదస్సుకు హాజరుకావటం లేదన్నది బయటకు కనిపిస్తున్న కారణం. దావోస్ సదస్సులో పాల్గొనక పోవటానికి ట్రంప్, మోదీ తదితరులు స్థానిక కారణాలు చూపుతున్నా, అంతకన్నా ముఖ్యమైన విధానపరమైన అంశాలు కారణమై ఉంటాయన్నది ఊహించవచ్చు. నిన్నమొన్నటి దాకా ప్రపంచీకరణను నెత్తికెత్తుకున్న దేశాలే నేడు జాతీయవాద నినాదాలతో స్వీయరక్షణ విధానాలకు పెద్దపీట వేయటం ప్రధానంగా చెప్పుకోదగినది. వాతావరణ మార్పు ప్రధాన అంశంగా దావోస్ సదస్సులో చర్చనీయాంశం గా ఉన్నా, ప్యారిస్ ఒప్పందం నుంచి అమెరికా వైదొ లుగడం ప్రపంచ దేశాలను హతాశులను చేసింది. ఈ కోవలోనే ప్రపంచ ఆర్థిక సదస్సు ఏ నిర్ణయాలు చేసినా అమలుచేసేవారు కరువైపో తున్న తరుణంలో దానివైపు చూసేవారు లేకపోవటం సహజ పరిణామమని చెప్పక తప్పదు. ఏటా నిర్వహించే వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సమావేశాలకు ముందు అంతర్జాతీయ హక్కుల సంఘం ఆక్స్‌ఫామ్ ప్రపంచ ఆర్థిక స్థితిగతులపై నివేదిక విడుదల చేయటం ఆనవాయితీ. ఈసారి తన నివేదికలో అనేక భీతిగొలిపే విషయాలను ప్రపంచం ముందు ఉం చింది. ప్రపంచవ్యాప్తంగా అశాంతి, సామాజిక ఆందోళనలకు నానాటికీ పెరిగిపోతున్న ఆర్థిక అసమానతలే కారణమని హెచ్చరించింది. ప్రపంచవ్యాప్తంగా సంపద పెరిగి అభివృద్ధి జరుగుతున్నా ఆర్థిక అంతరాలు పెరిగిపోవటం పట్ల ఆందోళన వ్యక్తంచేస్తూ, ఈ పరిణామాలు ప్రపంచ శాంతికి ప్రమాదకరమని సూచించింది. ఆక్స్‌ఫామ్ తన నివేదికలో గణాంకాలతో సహా దేశ దేశా ల అభివృద్ధి తీరును చెబుతూ ప్రపంచవ్యాప్తంగా కుబేరుల సంపద 12 శాతం పెరిగితే, అదే సాధారణ ప్రజలు, పేదల సంపద 11 శాతం క్షీణించిందని తెలిపింది. ప్రపంచ కుబేరులు రోజుకు 250 కోట్ల డాలర్ల సంపద పోగుచేసుకుంటున్నారని అంటూ, సంపద అందరికీ అందకపోవటం అశాంతికి ఆజ్యం పోస్తున్నదని వివరించింది. ఈ నేపథ్యంలోనే భారత్ గురించి కూడా కఠిన వాస్తవాలను తెలియజెప్పింది. దేశంలో ధనవంతుల సంపద 39 శాతం పెరుగగా, జనాభాలో సగభాగం సంపద మూడు శాతం మాత్రమే పెరిగిందని తెలిపింది. దేశంలో 77.4 శాతం సంపద పది శాతంగా ఉన్న ధనవంతుల దగ్గర పోగుపడి ఉండగా, మరోవైపు పది శాతం మంది అంటే 13.6 కోట్ల మంది కనీస అవసరాలు తీర్చుకోలేని స్థితిలో ఆకలి దప్పులతో అలమటిస్తున్నారని వాపోయింది.

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికల దినోత్సవం



భీమునిపట్నం : స్థానిక కుమ్మరిపాలెంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం మరియు ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ భీమిలి సంయుక్తంగా కేజీబీవీ భీమిలి స్పెషలాఫీసర్ కే. గ్రీస్ లిల్లీ అధ్యక్షతన బాలికల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల ఎంపిపి యరబాల కృష్ణవేణి మాట్లాడుతూ బాలికల దినోత్సవం ప్రాముఖ్యత గురించి వారికి తెలిపారు అలాగే ప్రభుత్వం కల్పిస్తున్న వసతుల గురించి వివరించారు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పి.ఓ. పి. కృష్ణవేణి మాట్లాడుతూ బాలికల హక్కుల గురించి వారి హక్కులకు భంగం కలగకుండా ఎలా పరిష్కరించుకోవాలో వివరించారు మండల విద్యాశాఖ అధికారి కె బాలామణి మాట్లాడుతూ చదువుతోపాటు సంస్కారం ఆత్మ విశ్వాసం ఉండాలని తెలియజేశారు.అలాగే అన్ని రంగాల్లోని బాలికలకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వినియోగించుకొన్ని వారి అభివృద్ధి చెందాలని ఆమె వివరించారు బాలిక దినోత్సవం సందర్భంగా బాలికలకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహు మతులు అందజేశారు.

అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీముని మండల పరిషత్ విస్తరణ అధికారి కుమార్ కేజీబీవీ బోధన, బోధనేతర సిబ్బంది మరియు ఐసిడిఎస్ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ దక్షిణ నియోజకవర్గం లో 28 వ వార్డ్ అల్లిపురం ప్రాంతంలో దివ్య అనే సోదరి గియాబూరె సిండ్రోమ్ అనే వ్యాధితో బాధపడుతున్న కారణంతో తనని పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చిన వైయస్సార్ సీపీ విశాఖ నగర యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ



## రైల్వే ఉద్యోగాలా? ఇది మరో జుమ్లా - చిదంబరం



న్యూఢిల్లీ : రానున్న రెండేళ్లలో నాలుగు లక్షల రైల్వే ఉద్యోగాలు కల్పిస్తామన్న రైల్వే మంత్రి పియూష్ గోయల్ ప్రకటనపై మాజీ కేంద్ర మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత చిదంబరం స్పందించారు. ఇదొక నెరవేరని హామీగా ఆయన అభివర్ణించారు. ఉద్యోగాలను కల్పించడంలో విఫలమైన రైల్వే శాఖ హఠాత్తుగా నిద్రలేచిందంటూ విమర్శించారు.గత ఐదేళ్లుగా రైల్వేలో దాదాపు 2,82,976 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇపుడు అకస్మాత్తుగా ఈ మూడు నెలల్లోనే ఆ ఖాళీలను భర్తీ చేస్తామని ఇప్పుడు మోదీ సర్కారు ప్రకటస్తుందంటూ ఎద్దేవా చేశారు. ఇది మరో జుమ్లా అని ట్వీట్ చేశారు. అనే ప్రభుత్వ విభాగాల్లో ఇదే ధోరణి ఉంది. ఒక వైపు ఖాళీగా ఉన్న పోస్టులు, మరొకవైపు నిరుద్యోగ యువత అంటూ ఆయన ట్వీట్ చేశారు. కాగా 2020 నాటికి రైల్వేలో నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, రానున్న రెండేళ్లలో ప్రస్తుతం ఖాళీ ఉన్న పోస్టుల భర్తీ చేస్తామని రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉంటే..



అలీగఢ్: జనాభా నియంత్రణపై యోగా గురువు బాబా రాందేవ్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉండే వారికి ఓటుహక్కు తొలగించాలని అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అలీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి ఆయన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశంలో జనాభాను నియంత్రించాలంటే.. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలున్న తల్లిదండ్రులకు ఓటు హక్కును తొలగించాలి. అలాంటి వారికి ప్రభుత్వ ఉద్యోగాలు, వైద్య సదుపాయాలు కూడా కల్పించకూడదు. అది హిందువులు, ముస్లింలు ఎవరైనా సరే. అప్పుడే జనాభాను నియంత్రించగలం అని బాబా రాందేవ్ అన్నారు.కాగా.. రాందేవ్ ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఇదే తొలిసారి కాదు. గతేడాది ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ.. ఒకరి కంటే ఎక్కువ మంది తోబుట్టువులు ఉండేవారికి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలను కల్పించకూడదంటూ ఆయన వ్యాఖ్యానించారు. తాజాగా ఓటు హక్కును కూడా తొలగించాలంటూ ఆయన సూచనలు చేయడం చర్చనీయాంశంగా మారింది.

## రైతుకు రూ.13 రుణమాఫీ



భోపాల్: మధ్యప్రదేశ్‌లో ఓ రైతుకు రూ.24వేల రుణమాఫీ కావాల్సి ఉండగా కేవలం రూ. 13 మాత్రమే మాఫీ అయ్యింది. అధికారులు రుణ మాఫీకి సంబంధించిన జాబితానువిడుదల చేయగా శివలాల్ కటారియా అనే రైతు తనకు మాఫీ అయిన రుణాన్ని చూసి కంగుతిన్నారు. ఎందుకంటే ఆయనకు రూ.13 మాఫీ అయినట్లు జాబితాలో ఉంది. మధ్యప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల దాకా రైతు రుణమాఫీ ప్రకటించింది.దీంతో రైతులు తాము తీసుకొన్న రుణాల వివరాలను అధికారులకు అందించారు. అగర్ మాల్వా జిల్లాలోని నిపానియా బైజ్‌నాథ్ గ్రామానికి చెందిన శివలాల్ కటారియా అనే రైతు కూడా తాను తీసుకొన్న రూ.23,815 రుణం వివరాలను ప్రభుత్వానికి అందజేశారు. మొత్తం రుణం మాఫీ అవుతుందని శివలాల్ ఆశించారు. కానీ కేవలం రూ.13 మాత్రమే మాఫీ అయిందని చెప్పి వాపోయారు.

## కవి సమయం

### గీతార్థం యిదిగో

- గీత ఒక కల్ప వృక్షము
- అది శ్రీ కృష్ణునిచే నాటబడినది
- వ్యాసునిచే పెంచబడినది
- ఉపనిషత్తులు దాని విత్తనములు
- జ్ఞాన ప్రభోదమే దాని అంకురం
- వివిధ శాస్త్ర రహస్యములు దాని కొమ్మలు
- విషయ విరక్తి, సహనము దాని చిగుళ్లు
- పరమాత్మ యొక్క పద్మముల పాద పద్మముల యందు
- భక్తియే దాని పుష్ప సుగంధం
- మోక్షమే దాని ఫలం
- నీవు దేవునివైపు ఒక అడుగు వేసినచో
- దైవం నీ వైపు పది అడుగులు వేయును
- నీ కర్తవ్యం నీవు చిత్తశుద్ధితో చేసినచో
- దైవం నీవు పొందవలసిన ఫలితం కన్న ఎక్కువే యిచ్చును
- కొండ గృహంలోనికి వెళ్లి అది పలుకలేదే అని తలంపకుము
- నీవు ధ్వని చేయి - అది ప్రతధ్వని చేయును
- ధనముతో వస్తువులను కొనగలము
- కాని మనఃశాంతిని కొనలేము
- ప్రలోభాలకు లొంగని మనస్సు ప్రశాంతంగా ఉంటుంది.

... కవితా రచన
శ్రీ స్వామి అప్పాజి భగవాన్
సెల్ నెం: 98486 44336

## పంచాంగం

మాసం : పుష్య; తిథి : పంచమి రా.12.28; ఉత్తర రా.10.25; ఉ.శే.వ.8.06వ రా.తె.వ.6.24ల

శుక్రవారం 25 -01 -2019

a **మేషం** : విద్యార్థులకు దూర ప్రాంతాల్లో ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా ఏ చిన్న అవకాశం దొరికినా సద్వినియోగం చేసుకోవటం మంచిది. వృత్తుల వారికి అన్ని విధాలా కలిసిరాగలదు. పాతమిత్రుల కలయిక కొత్త అనుభూతినిస్తుంది.

b **వృషభం** : వైద్యులకు శస్త్రచికిత్స చేయు నపుడు మెళుకువ అవసరం. ధన వ్యయం, చెల్లింపులలో మెలకువ వహించండి. కాంట్రాక్టర్లు, బిల్డర్లకు నిర్మాణ పనులలో ఊహించని చికాకు లెదుర్కోవలసి వస్తుంది.

c **మిథునం** : ఆకస్మికంగా ప్రయాణాలు వాయిదాపడతాయి. స్త్రీలకు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. భాగస్వామికుల మధ్య కొత్త విష యాలు చర్చకు వస్తాయి. లీజు, ఏజెన్సీలు, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో భంగపాటు తప్పదు. మిత్రులను కలుసుకుంటారు.

d **కర్కాటకం** : రియల్ ఎస్టేట్ రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. గతంలో నిలిపివేసిన పనులు పునఃప్రారంభిస్తారు. ఖర్చులు పెరిగినా ప్రయోజనకరంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి పంప కాలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారాల్లో పెరిగిన పోటీని తట్టుకోవటానికి బాగా శ్రమించాలి. ఆలయాలను సందర్శిస్తారు.

e **సింహం** : సాంఘిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మీ పనుల సాను కూలతకు పలుమార్లు తిరగవలసి ఉంటుంది. బ్యాంకు నుంచి పెద్దమొత్తంలో నగదు డ్రా చేసే విషయంలో జాగ్రత్త అవసరం. పాత వస్తువులను కొంటే ఇబ్బందులు తప్పవు.

f **కన్య** : రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. మీ సమర్థతపై ఎదుటివారికి విశ్వాసం ఏర్పడుతుంది. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయల వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. దుబారా ఖర్చులు అధికం.

g **తుల** : రావలసిన ధనం చేతికందడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరుతుంది. స్త్రీల పట్టుదల వల్ల కుటుంబ సౌఖ్యం అంతగా ఉండదు. దంపతుల మధ్య అన్యోన్యత నెలకొంటుంది. హోటల్, కేటరింగ్ రంగాల్లో వారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఒకానొక సందర్భంలో మిత్రుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది.

h **వృశ్చికం** :నిత్యావసర వస్తు వ్యాపారులకు స్టాకిస్టులకు పురోభివృద్ధి. బంధువుల రాక వల్ల మీరు కొంత అసౌకర్యానికి లోనవుతారు. దైవ సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటారు. కోర్టు వ్యవ హారాలు కొత్త మలుపు తిరుగుతాయి. మీ మాటే నెగ్గాలన్న పంతం విడ నాడండి.

i **ధనుస్సు** : స్త్రీలు కుటుంబ పరిస్థితులతో సర్ధుకుపోవడం క్షేమ దాయకం. నూతన పరిచయాలు మీ పురోభివృద్ధికి నాంది పలుకుతాయి. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు వాయిదా పడ తాయి.

j **మకరం** :మనశ్శాంతి కోసం కొన్ని విషయాల్లో సర్దుకు పోవటం క్షేమదాయకం. మీ సంతానం అత్యుత్సాహాన్ని అదుపులో ఉంచటం మంచిది. స్త్రీలకు పనివారితో ఒత్తిడి, చికాకులు తప్పవు.

k **కుంభం** : మీ ఏమరుపాటుతనం వల్ల పత్రాలు విలువైన వస్తువులు చేజారిపోయే ఆస్కారం ఉంది. రాజకీయాలలో వారికి ప్రత్యర్థులు పెరుగుతున్నారు అని గమనించండి. ప్రముఖుల కలయికతో పనులు సానుకూలమవుతాయి.

L **మీనం** : ఉపాధ్యా యులకు అదనపు బాధ్యతలు, పనిభారం వంటి చికాకులు తప్పవు. స్త్రీలపై శకునాలు, చుట్టుపక్కల వారి వ్యాఖ్యలు తీవ్ర ప్రభావం చూపుతాయి. కాంట్రాక్టర్లకు రావలసిన బిల్లుల వసూలులో ప్రయాసలను ఎదుర్కొంటారు.

# సన్మార్గమే నిర్దేశం కావాలి

## సంకీర్తన



**నిర్దేశం** అనే పదానికి చూపించు, ఆజ్ఞాపించు, సూచించు అని అర్థాలున్నాయి. నిర్దేశకుడు అంటే ఆజ్ఞాపించువాడు, చూపించువాడని అర్థం. దేనిని చూపాలి? ఏం ఆజ్ఞాపించాలి..? అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తుంది. గీతలో అర్జును డికి మార్గోపదేశం చేయడంతో పాటు తానే మార్గ నిర్దేశం అయ్యాడు కృష్ణ భగవానుడు. ఈ జగత్తులో ప్రతి మానవుడు తాను జీవించే విధానం లేదా కర్మల ద్వారా సమాజాన్ని ప్రేరేపిస్తుం టాడు. కొందరు రచనల ద్వారా, మరికొందరు కళల ద్వారా, ఇంకొందరు వృత్తిద్వారా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నారు. ప్రకృతిలోని ఇతర జీవరాశులు సైతం తమదైన శైలిలో మార్గనిర్దేశం చేస్తుంటాయి.

సత్యయుగంలో మానవులు షోడష కళలతో సర్వ శ్రేష్ఠంగా జీవించేలా దేవతలు మార్గనిర్దేశం చేశారు. త్రేతాయుగంలో సైతం మానవులు గౌరవం, సోదరభావంతో మెలుగుతూ సామాజిక విలువలను ఉన్నతపథంలో నిలిపారు. ద్వాపర యుగంలో భక్తిమార్గం సమాజానికి సరైన దిశా నిర్దేశం చేసింది. రుషులు, మునులు, తపోధ నులు.. పరమాత్ముడి గుణగణాలను తెలియజేస్తూ ఎన్నో కావ్యాలను వెలువరించారు. ధర్మగ్రంథాలుగా ప్రాచుర్యం పొందిన ఈ కావ్యాలు నేటికి సామాన్య మానవులకు సైతం మార్గ నిర్దేశం చేస్తున్నాయి.

సాంఘిక జీవనంలో భాగంగా ఉన్న మనం.. ఆ సమాజానికి కీడు తలచడం సరికాదు. ప్రాణికోటి శుభం కోరే పరమాత్ముడి సంతానంగా ఉన్న మనం.. అశుభం కోరడం సమంజసం కాదు. ఎన్ని కష్టాలు ఉన్నా.. మనసా, వాచా, కర్మణా మంచినే కోరాలి. పరమ శివుడు నిర్దేశించిన శ్రీమతం ద్వారా సర్వ సమాజానికి అంతా మంచే జరుగుతుంది. మానవ జీవితంలో ఎదురయ్యే సమస్యలు యుద్ధంలాంటివైతే.. వాటిని ఎలా గెలువగలమో నిర్దేశిస్తూ మరొకరికి మార్గదర్శనం చేయాలి. పలాయన వాదులను చరిత్ర అసమర్థులుగా తేల్చి చెప్పింది. కష్టనష్టాలకోర్చి ముందుకు సాగేవాడే సమర్థుడు. అందుకే స్వామి వికేకానందుడు సమర్థవంతులైన కొందరి జీవితమే చరిత్ర అని వ్యాఖ్యానించారు. బీదవాడుగా జన్మించడం తప్పుకాదు. పేదవాడిగా మరణించడమే తప్పు అంటూ ఓ కవి నిర్దేశించారు. దీన్ని సార్థకం చేసుకున్నవారే సమర్థులు. అలాగని ప్రతి ఒక్కరూ ధనవంతులై పోవాలని కాదు. స్వయంకృషితో ఎదగాలని కవి భావం. ప్రతి వ్యక్తీ తన కుటుంబ పోషణకు సరిపడా ధనం ధర్మమార్గంలో సంపాదించాలి. కాని, అవసరాల కోసం పక్కవాడి పొట్ట కొట్టకూడదు. మాయమాటలు చెప్పి సాయం పొందడం అనైతికం. బీదరికం అనేది జీవిత సామర్థ్యం నిరూపించుకోవడానికి అందిన వరంగా భావించాలి. అందుకు తగ్గట్టుగా ధర్మబద్ధమైన మార్గాన్ని నిర్దేశించుకోవాలి. ఈశ్వరీయ జ్ఞాన యోగాల సంపదను సముపార్జించ కుండా శరీరం వదలడం అంటే మీ జీవనయానం సరైన దిశలో సాగలేదనే అర్థం. వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు ఏది మంచి, ఏది చెడు తెలియజేస్తూ మనుష్యులను ముందుకు నడిపిస్తు న్నాయి. ఆదికాలం నాటి మానవ జీవన విధానం వేదాలలో అక్షర రూపమైందా..? వేదాక్షర రూపాన్ని మానవులు పాత్రగా పోషించి ఇతిహాసం అని అంటున్నారా..? అనేది అసలు ప్రశ్న. అయితే ఈ రెండూ ఒకే చక్రంలో తిరుగుతున్నాయి. ఇందులో ఏది ముందు, ఏది తర్వాత అన్న భేదం లేదు. ఈ రెండూ మనుష్య జాతిని సరైన మార్గంలో నడిపిం చడానికి పరమాత్ముడు సృష్టించిన అద్భుతమైన శక్తులే.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2564004



విశాఖ పశ్చిమ నియోజకవర్గం 67వ వార్డు ఇందిరా నగర్ లో 'నిన్ను నమ్మం బాబు' కార్యక్రమంలో భాగంగా మహిళలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న విశాఖ నగర వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే మళ్ళ విజయప్రసాద్

## క్రీడలతో మానసిక ఉల్లాసం

చీడికాడ : క్రీడలతోనే ప్రతీ ఒక్కరికి మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని జీఎస్ఎన్ సేవా ట్రస్టు ఛైర్మన్ గవిరెడ్డి సన్యాసి నాయుడు అన్నారు. వమ్మలి మోదకొండమ్మ తీర్థంలో పాల్గొని జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. అనంతరం వాలీబాల్ పోటీలలో గెలుపొందిన యువకులకు మొదటి బహుమతిగా 10,116 రూపాయలు తన వంతు సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కశిరెడ్డి అప్పలనాయుడు, జగన్నాథం, జి.రాంబాబు, ఉగ్గిన మోదినాయుడు పాల్గొన్నారు.

# ఉమ్మడి కుట్రే ఢిల్లీ గుమ్మం తొక్కేలా చేసింది

### దేశ రాజధానిలో దీక్షలపై సీతారాం విశ్లేషణ





అనకాపల్లి : విశాఖ జిల్లా అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం ఇవ్వకుండా భూసేకరణ చేసే విషయంలో దిగువ స్థాయి అధికారి మొదలు రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు అందరూ మోసపూరితంగా వ్యవహరించడం అత్యంత బాధాకరమని జనసేన పార్టీ విశాఖ జిల్లా సభ్యులు కొణతాల సీతారాం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ రాజధాని ఢిల్లీలోని ఏపీ భవన్ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు బలవంతంగా వారిని అక్కడి నుంచి తరలించారు. ఈ నేపథ్యంలో తాను ఢిల్లీ వచ్చి దీక్షలు చేయడానికి ప్రేరేపించిన సందర్భాలను ఆయన ప్రకటన రూపంలో అనకాపల్లి మీడియాకు విశ్లేషించారు. ఆయా భూముల్లో సాగు రైతులకు పరిహారం చెల్లించే విషయంలో మండల తహసీల్దార్ మొదలు ముఖ్యమంత్రి వరకు దాదాపు ఒకే విధంగా వ్యవహరించడం వలన రాష్ట్ర సరిహద్దు దాటకపోతే సమస్య వరిష్కారం కాదని గుర్తించి తమ గోడును ఢిల్లీ కేంద్రంగా వినిపించామన్నారు. టి. వెంకుపాలెంలో ఉద్యానవన పరిశోధనా క్షేత్రం ఏర్పాటును జనసేన పార్టీ అభినందిం చిందన్నారు. అయితే ఆ భూసేకరణకు సంబంధించి ప్రభుత్వం మొదట పది లక్షల రూపాయల పరిహారం ఇస్తామని చెప్పి తర్వాత దాన్ని ఆరు లక్షల రూపాయలకు కుదించిందన్నారు. అయినా రైతులు అంగీకరించారని చెప్పారు. దీని నిమిత్తం ప్రభుత్వం సుమారు 8 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయగా దానిలో రెండు కోట్ల రూపాయలు కాజేయడానికి గాను అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవిందు పన్నగం పన్ని 25 మంది నకిలీ లబ్ధిదారులతో ఒక జాబితా తయారు చేస్తే దాన్ని అధికారులు ఆమోదించగా దాని వల్ల నిజమైన సాగుదారులకు నష్టం వాటిల్లిందన్నారు. ఈ విషయాన్ని రైతులు తమ దృష్టికి తీసుకురాగా వెంటనే ఆ భూములను సందర్శించి ప్రభుత్వం, అధికారుల తీరును మీడియా ముఖంగా ఖండించి న్యాయం కోరామన్నారు. అయితే న్యాయం చేయడం పోయి రైతులకు ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వకుండా భూములు సేకరించడానికి చర్యలు తీసుకోవడంతో ఎమ్మెల్యే పీలా గోవిందు, అనకాపల్లి ఆర్డీవో సూర్యకళ తీరును ఖండిస్తూ గత ఏడాది డిసెంబర్ 12 వ తేదీన భూసేకరణ జరిగే ప్రదేశంలో బైఠాయించి అప్పటి నుంచి దీక్షలు చేస్తున్నా మన్నారు. అలాగే రెండు పర్యాయాలు అనకాపల్లి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు.

అందుకే స్థానికంగా సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనకాపల్లి పర్యటనకు విచ్చేసినపుడు ఆయనను నేరుగా కలిసి సమస్యను వివరించా మన్నారు. అయినా కనీస స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపోతే ఒకేసారి సమస్యను పాలకులు, అధికారుల ద ృష్టికి తీసుకెళ్లడం కోసం జన్మభూమి కార్యక్రమంలో రైతులతో కలిసి నిరసన తెలిపగా పోలీసులతో అరెస్టు చేయిం చారని తెలిపారు. ఇలా రైతుల న్యాయం కోసం ఏ రీతిలో స్పందిం చినా అడుగడుగునా నిర్లక్ష్యం, అణచివేత ధోరణి కారణంగా రాష్ట్ర స్థాయిలో ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకం తగ్గుతూ వచ్చిందన్నారు. అలాగే అనకాపల్లి ఎమ్మెల్యే అక్రమాలు కూడా నిరంతరం పెరిగిపోవడం ఆయన దుర్మార్గాన్ని ఎండ గట్టా ల్సిన అవసరం ఉందన్నారు. అందుకే రెండు అంశాలపై పోరాటం చేయడమే కాకుండా ఫిర్యాదులు కూడా అత్యున్నత స్థాయి అధికారులకు అందించగలిగే అవకాశం ఉంది గనుక రాజధానిలో పోరాటం చేస్తున్నట్లు తెలిపారు.

విషయం కేంద్రం దృష్టికి చేరింది గనుక సత్వర పరిష్కారం లభిస్తుందని ఈ సందర్భంగా సీతారాం ఆ లేఖలో ఆశాభావం వ్యక్తం చేశారు.

## కనీస అభివృధికి నోచుకోని గిరిజన గ్రామలు



అరకులోయ : అరకులోయ నియోజక వర్గం అరకులోయ అనంతగిరి డుంబ్రిగుడ కోయ్యూరు తదితర మారు గ్రామాల్లో నివసిస్తున్న ఆదిమ గిరిజనులకు కనీస వసతులు లేవు పూర్తిగా మంచినీటి రోడ్డు సదుపాయం లేక అరణ్య దారియే శరణ్యం బురద నీరే గతి పూరి గుడిసెలే దిక్కని ఏ ప్రభుత్వం వచిన తమ గ్రామాలు కోసం పట్టించుకోవడం లేదని కన్నీరు మున్నీరు అవుతున్నారు.ఏ ప్రభుత్వం వచిన నాయకులు తమ గ్రామాలకు ఓటు అడగడం కోసం వచి వెళతారు కాని గ్రామాల్లో కనీస సౌకర్యం కోసం పట్టించుకునె నాధుడు లేదని గురువారం నాడు పత్రికల వారికి తెలిపారు.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి : ఈవో రఘునాధబాబు



బకెట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

సబ్బవరం : మండలంలో వున్న 24 పంచాయితీలలో ఉన్న గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈవో రఘునాధబాబు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలనే ధ్యేయంతో స్వీపర్ల ద్వారా బకెట్లను పంపిణీ చేశారు. సబ్బవరం మేజర్ పంచాయితీలో గల అన్ని గ్రామాలకు 3,550 ఇండ్లకు గాను ఏడు వేల బకెట్లను పంచాయితీ స్వీపర్ల ద్వారా పంపిణీ చేశామని అన్నారు. తడి చెత్త, పొడి చెత్త కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. చెత్తను బకెట్ల ద్వారా సేకరించి వాటిని డంపింగ్ యార్డుకు తరలిస్తామని తెలిపారు. తడి చెత్త వేరేగా, పొడి చెత్త వేరేగా బకెట్లలలో వేయాలని ప్రజలను కోరారు. స్వచ్ఛందంగా ప్రజలు సహకరించాలని కోరారు. ప్రతి వెయ్యి గడపలకు గ్రీన్ అంబాసడర్ నియమించడం జరిగిందని, తొట్టి సైకిళ్ళ ద్వారా సేకరించి డంపింగ్‌యార్డుకు తరలిస్తామని తెలిపారు.

## సీఏ విద్యార్థుల కోసం ఇగ్నో ప్రత్యేక డిగ్రీ, పీజీ కోర్సులు

ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) ఐసిఎఐ సహకారంతో సి.ఏ. చదువుతున్న, పాసైన విద్యార్థులకోసం ప్రత్యేక కోర్సులు అందిస్తోంది. ఇంటర్మీడియెట్ తరువాత సి.పి.టి.(జూ) పాసై ఐ.పి.సి.సి లో చేరిన విద్యార్థులకోసం బి.కాం. అకౌంటింగ్ ఫైనాన్సు కోర్సు, డిగ్రీ పూర్తి చేసి, సి.ఏ. ఫైనల్ పాసైన లేదా చదువుతున్న విద్యార్థులకోసం ప్రత్యేకమైన ఎం.కాం. ఫైనాన్సు టాక్సేషన్ (వీజూవీ ఖీ) కోర్సును ఇగ్నో అందిస్తోంది. బి.కాం. అకౌంటింగ్ ఫైనాన్సు కోర్సు చేరిన వారు ఇగ్నో నుండి కేవలం ఆరు కోర్సులు మాత్రమే పూర్తి చేయాల్సి ఉంటుంది. మిగిలినవి వారు సి.ఏ.లో భాగంగా చదువుతున్న కోర్సులు ఉంటాయి. ఆ విధంగా సి.పి.టి. తరువాత ఇగ్నో ప్రత్యేక బి.కాం లో చేరినవారు వారి ఐ.పి.సి.సి పూర్తయ్యే సరికి ఇగ్నో నుండి బి.కాం కూడా పూర్తి చేయగలుగుతారు. ఐ.పి.సి.సి. పూర్తి అయిన తరువాత, సి.పి.టి., ఐ.పి.సి.సి., ఇగ్నో మార్కులు అన్నింటినీ కలిపి బి.కాం. డిగ్రీ ప్రదానం చేస్తారు. ఈ డిగ్రీ మిగిలిన అన్ని రకాల గ్రాడ్యుయేషన్లతోపాటు సమాన గుర్తింపు కలిగి ఉంటుంది. అలాగే డిగ్రీ చదివి, సి.ఏ. ఫైనల్ పాసైన లేదా చదువుతున్న విద్యార్థుల కోసం ప్రత్యేకమైన ఎం.కాం. ఫైనాన్సు టాక్సేషన్ కోర్సును ఇగ్నో అందిస్తోంది. ఈ కోర్సులో ఎం.కాం. లో చేరిన తరువాత ఇగ్నో నుండి 5 కోర్సులు పూర్తి చేయాల్సి ఉంటుంది. మిగిలిన కోర్సులు సి.ఏ. ఫైనల్లోచ భాగంగా వారు చదివే కోర్సుల మార్కులను స్వీకరిస్తారు.

ఈ రెంటినీ కలిపి సి.ఏ. పూర్తి అయిన తరువాత ఎం.కాం డిగ్రీ ప్రదానం చేస్తారు. ఆసక్తి గల విద్యార్థులు జనవరి 31లోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రాన్ని (0891-2511200)గానీ ఇగ్నో అధ్యయన కేంద్రాన్ని గాని సంప్రదించాల్సిందిగా ప్రాంతీయ సంచాలకులు డా.ఎస్.రాజారావు తెలిపారు.

## నేడు జెండా ఊంచా రహే హమారా

విశాఖపట్నం: జాతీయ ఓటర్ల దినోత్సవం, గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్, హాసినీ ఎస్టేట్స్, విశాఖ ఆటో ఫైనాన్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న 'జెండా ఊంచా రహే హమారా' 25000 త్రివర్ణ పతాకాన్ని 10000 మంది విద్యార్థులతో జివియంసి సెంట్రల్ పార్క్, గాంధీ విగ్రహం వద్ద నుండి పార్క్ చుట్టూ ఫ్లాగ్ ర్యాలీ శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నారని రాజేటి బసవకృష్ణమూర్తి వీజెఎఫ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అన్నారు.

ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ యునైటెడ్ నెట్‌వర్క్ కార్యవర్గ సభ్యులు గనిపె సునీల్‌కుమార్, లండా అఖిల్ కుమార్, ఏలూరి నాగదీప్, కర్రి నరేష్, ఇషాక్ మొహమ్మద్, వినయ్, క్లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ ఎలక్షన్ కమిషనర్లు పుస్తకావిష్కరణ

విజయనగరం: జనవరి 25వ తేదీన ఎలక్షన్ కమీషన్ ఆవిర్భవించిన సందర్భంగా భారత ఎలక్షన్ కమీషనర్లు అనే పేరుతో జిల్లాకు చెందిన ప్రముఖ రచయిత సముద్రాల గురుప్రసాద్ రాసిన పుస్తకాన్ని విజయనగరం జాయింట్ కలక్టర్ కె వెంకటరమణరెడ్డి ఆవిష్కరించారు. 25న ఓటర్ల దినోత్సవ సందర్భంగా ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని, ప్రతీ భారతీయపౌరుడు ఓటు విలువ తెలుసుకోవాలని అన్నారు. లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ మాట్లాడుతూ 1950 నుండి ప్రస్తుతం వరకు ఎలక్షన్ కమీషన్, 23 మంది భారత చీఫ్ ఎలక్షన్ కమీషనర్ల గురించి విలువైన వివరాలు పొందుపరిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.వెంకటరావు, రచయిత గురుప్రసాద్ పాల్గొన్నారు.



## నీటి చౌర్యంపై దాడులు ఉధృతం చేస్తాం

### మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్



విజయనగరం : నీటిచౌర్యానికి పాల్పడుతున్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, తనిఖీలను ముమ్మరం చేసి మోటార్లు ద్వారా నీటిచౌర్యానికి పాల్పడితే తక్షణమే కొళాయి కనెక్షన్ రద్దు చేస్తామని మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్ అన్నారు. పట్టణంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని, ఇకపై రోజుతప్పించి రోజు కొళాయిలు ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు. గురువారం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జివిఎంసి సహకారంతో ముసిడిపల్లి వద్ద వెల్స్‌ను రీఛార్జ్ చేసి పంపింగ్ చేస్తున్నామన్నారు. తద్వారా కంటోన్మెంట్ వాటర్ ట్యాంకు ద్వారా 11 వార్డులకు రోజుతప్పించి రోజు కొళాయిలు ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. మిగిలిన వార్డులకు చంపావతి ద్వారా రోజు తప్పించి రోజు నీరు సరఫరా చేస్తామన్నారు. వేసవిలో త్రాగునీటి ఇబ్బందుల పరిష్కారం కోసం ఈనెల 28వ తేదీన జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఇరిగేషన్ నిపుణులు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి వేసవి యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేస్తామన్నారు. తోటపల్లి నీటిని గడిగెడ్డ ద్వారా విజయనగరం పట్టణానికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామన్నారు. అలాగే పురపాలక సంఘంలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సలహాలు, సూచనలు ఇవ్వడానికి అనుభవం, పరిజ్ఞానం గల ఒక సలహాదారుని నియమిస్తామన్నారు. పట్టణంలో సమయపాలన పాటిస్తూ కొళాయిలు ద్వారా నీటిని సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పట్టణంలో ప్రతీవార్డుకు కేటా యించిన కోటి రూపాయల నిధులకు సంబంధించిన పనులకు టెండరు ప్రక్రియ పూర్తయిందన్నారు. ఈనెల చివరివారంలో పనులను ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల కోడ్ అడ్డంకి కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసు కుంటున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు పెద్దచెరువు అభివృద్ధికి 57 కోట్లతో ప్రణాళికలను సిద్ధం చేసి, ఉన్నతాధి కారులకు అందజేయడం జరిగిందన్నారు. అలాగే పట్టణంలో పార్కులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఫిబ్రవరి మొదట వారంలో రాక్‌గార్డెన్‌ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే స్థానిక ఎల్లమ్మతల్లి కోవెల నుండి గురజాడ విగ్రహం వరకు రాత్రి 7 గంటల నుంచి 11 గంటల వరకు వాహనాల రాకపోకలను నిషేదించి, ఆ రోడ్డును ఫుడ్‌స్ట్రీట్‌గా ఏర్పాటుచేసి, వివిధ రకాల ఆహార స్టాల్స్‌ను ఏర్పాటుచేసే ఆలోచనలో ఉన్నామన్నారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని నిర్ణయం తీసుకుంటామన్నారు. పట్టణంలో కొత్తగా ఏర్పాటుచేసిన సెంట్రల్ లైటింగ్‌కు మంచి స్పందన లభిస్తోందన్నారు.

## అంతర్జాతీయ అవార్డు గ్రహీతకు ఏయూ ప్రశంసలు



విజయనగరం: మలేషియాలో కౌలాలాంపూర్‌లో ఇటీవల జరిగిన మెస్పా స్కూల్ సైకాలజీ అంతర్జాతీయ సదస్సులో పిల్లల రక్షఖ తంత్రాలు అంశంపై పరిశోధన పత్రిన్ని సమర్పించి సోషల్ ఎమోషనల్ లెర్నింగ్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి భారతదేశ క్త్రీప్రతిష్టలు విదేశీగడ్డపై ఎగురవేసిన ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ సూర్యనారాయణ ను పలువురు అభినందించారు. గురువారం స్థానిక ఆంధ్రాయూనివర్శిటీ విజయనగర కేంద్రంలో జరిగిన అభినందన సభలో పలువురు ఆచార్యులు పాల్గొన్నారు. ఉపకులపతి జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ మలేషియా సాజా ప్రశంసాపత్రాన్ని పొందిన ఏకైన వ్యక్తి సూర్యనారాయణ అని కొనియాడారు. విద్యార్థుల మానసిక, ఉద్వేగపరమై, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను పెంచే పరిశోధనలు చేస్తూ ఎందరికోఓ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏయు రిజిస్ట్రార్ ప్రొ. నిరంజన్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. వినోదరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 31 న ఛలో అసెంబ్లీ



అచ్యుతాపురం : ఈ నెల 31 న చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఉపాధ్యాయులు తరలి రావాలని ఏపీసీపీఎస్ఈఏ మండల అధ్యక్షులు పట్నాల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు.గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చలో అసెంబ్లీ కార్య క్రమానికి సంభిందించిన గోడ పత్రికను ఆయన ఉపాధ్యాయులుతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపా ధ్యాయ సమాఖ్య అచ్యుతాపురం మండల అధ్య క్షులు, ప్రధాన కార్యదర్శిలు వెంకటేశ్వరరావు, మోటూరు త్రినాధస్వామి, ఉపాధ్యాయులు బాపు నాయుడు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్ట్ భూ సేకరణ దాదాపుగా పూర్తి

విజయనగరం: జిల్లాలో అత్యంత ప్రాధాన్యతగల కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లో భాగంగా హైవేలు, రైల్వే డబ్లింగ్ పనులు, భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఈ ఏడాదిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.జవహర్‌లాల్ తెలిపారు.

గురువారం భోగాపురం ఎయిర్‌పోర్ట్ స్థలాలను పరిశీలించి 95 శాతం భూ సేకరణ పనులు జరిగాయని సేంద్రీయ ఎరువుల ద్వారా పండించే ఆహార పదార్థాలు, త్స్య సంపద తదితర ఉత్పత్తులు ఎగుమతి చేసేందుకు బాగా అవకాశమున్న ప్రాంతమన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామి నాయుడు, భోగాపురం ఎంపిపి, ఇన్‌చార్జి ఆర్‌డిఓ సాల్మన్‌రాజు తదితర అధికార ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆటో, ట్రాక్టర్లు టాక్స్ రద్దుపై హర్షం



కాట్రేనికోన : ఆటోలు, ట్రాక్టర్లు పై ఉన్న టాక్స్ ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దు చేసినందుకు కాట్రేనికోన మండలంలో ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇది తమకు పూర్తి స్థాయిలో ఉపయోగపడే విధంగా ఉందని గణేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ నాగిడి నాగేశ్వరరావు విత్తనాలు బుజ్జి గిడ్డి గణేష్, కాశి నానిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ స్థాయి అధికారులుతో ఆర్డీవో సమీక్షా



కాకినాడ: కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో గల 217 పోలింగు స్టేషన్ కేంద్రముల యొక్క పోలింగ్ బూత్‌స్థాయి అధికారులు మరియు పర్యవేక్షణ అధికారులతో సమావేశము రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయములో, ఆర్డీవో కాకినాడ వారి అద్యక్షతన ఏర్పాటు చేయడమైనది. సదరు సమావేశములో పోలింగ్ బూతు స్థాయి అధికారును ఉద్దేశించి కాకినాడ సిటీ అసెంబ్లి నియోజక వర్గము ఓటర్ల నమోదు అధికారి మరియు ఆర్డీవో జి.రాజకుమారి మాట్లా డుతూ ఇటివల ప్రచురించిన ఓటర్ల జాబితా నందు ఓటర్లకు సంబంధించిన ఫోటో గుర్తింపు, స్త్రీ, పురుష లింగ నమోదు, చిరునామా మార్పు, 18 సంవత్సరము నిండిన వయస్సు నిండిన వారి యొక్క వివరములు తదితర వివరములు నిశితముగా పరిశీలించి ఓటర్ల జాబితాను పార దర్శకంగా రూపొందించుటకు కృషి చేయాలని అదేశించియున్నారు. ఈ యొక్క సమీక్షా సమావేశములో కాకినాడ అర్బన్ తహ శీల్దార్ జి.వరహాలయ్య, బూతుస్థాయి అధికారులు, పర్యవేక్షణాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను బాగా చదివించాలి

యానాం: సమాజంలో బాలికలు విద్యలో బాగా రాణించేలా కృషిచేయాలని పరిపాలనాధి కారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక చిల్డ్రన్ ఆడిటోరియంలో స్త్రీ మరియు శిశుసంక్షేమశాఖ నిర్వహించిన జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడారు. సమాజం లో బాలుర కన్నా బాలికల శాతం తగ్గిపోతుందని దీనికి ప్రతిఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. సమాజంలో బాలికల శాతం తగ్గిపోతే ప్రపంచ మనుగడకే శాపంగా మారుతాదన్నారు. బాలికల ఉన్నతికోసం ప్రభుత్వం చట్టాలలోని పథకాల అమలులోను అనేక మార్పులుచేసి ప్రధాన్యత ఇస్తుందన్నారు. దీని ద్వారా బాలికలు ఉన్నతంగా చదివి రాణించాలన్నారు. పురుషులతోపాటు స్త్రీలు ఉన్నతంగా ఎదగడానికి ఇదే మంచి అవకాశం అన్నారు. బేటిబచావో, బేటీపడావో కార్యక్రమాన్ని 2015లో ప్రారంభించినప్పటి నుండి అన్ని గ్రామాలలోను విస్తదృతంగా ప్రచారం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డిడి ఎంవిఎస్ ప్రసాద్, విద్యాశాఖ అధికారి కాలే సాయినాద్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గిడ్ల సత్యనారాయణ, సాంఘిక సంక్షేమశాఖ అధికారి చింతారామజోగి చైల్డ్‌లైన్ ప్రతినిధులు వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

## రిపబ్లిక్ డే సందర్భంగా అంతరిక్షం చలన చిత్ర ప్రదర్శన

### వీఎంఆర్‌డిఏ కమిషనర్ బసంత్ కుమార్



విశాఖపట్నం: వీఎంఆర్‌డిఏ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా శనివారం అంతరిక్షం చలన చిత్రాన్ని వీఎంఆర్‌డిఏ బాలల ప్రాంగణంలో ప్రదర్శించనున్నట్లు కమిషనర్ బసంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఘాజి ఫేమ్ సంకల్పరెడ్డి దర్శకత్వం వహించిన ఈ ఉచిత చిత్ర ప్రదర్శన శనివారం సాయంత్రం 5.30 గంటలకు ఉంటుందని, అందరూ అహ్వానితులేనని, పిల్లలతో కలసి పెద్దలు కూడా హాజరు కావచ్చునని కమిషనర్ బసంత్ కుమార్ కోరారు. ఈ చిత్ర ప్రదర్శనకు చిత్ర దర్శకులు సంకల్ప్ రెడ్డి కూడా విచ్చేస్తున్నారని, విద్యార్థులతో ఆయన మాట్లాడతారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ ప్రకటన ద్వారా కోరారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

యలమంచిలి: యలమంచిలి మండలంలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్కో ఏఈ వెంకటరావు తెలిపారు. విద్యుత్తు లైన్‌లో మరమ్మత్తులు ఇందుకుగాను 33/11 కె.వి. నర్సింగబిల్లి విద్యుత్ ఉపకేంద్రంలో ఎల్.పి.డి.ఎస్ అభివృద్ధి పనులు నిమిత్తం ఉదయం 9:00 గంటల నుండి 3:00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కారణంగా యలమంచిలి, యర్రవరం, క్రొత్తపాలెం, కట్టుపాలెం, సోమలింగపాలెం, రామా రాయుడుపాలెం ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది అన్నారు. దేనికి ప్రజలు సహకరించాలని కోరారు.

## కొబ్బరిలో అంతరపంటగా కోకో పై అవగాహన సదస్సు



అన్నవరం /తేటగుంట : తూర్పు గోదావరి జిల్లా తేటగుంట గ్రామంలో కొబ్బరిలో అంతర పంటగా కోకో పై అవగాహన సదస్సు కార్య క్రమంలో నేషనల్ హార్టికల్చరల్ చైర్మన్ చోడిశెట్టి.సత్య కృష్ణంరాజు మాట్లాడుతూ రైతులు కొబ్బరిలో అంతర్ పంటగా కోకోను పండించి నట్లయితే అదనపు ఆదాయం పొందవచ్చు అని తెలిపారు. ఈ ఉద్యానవనం ప్రచారం కోసం భారత ప్రభుత్వం కోటి రూపాయలు సబ్సిడీ ఇస్తుందని ఇందుకు నేషనల్ హార్టికల్చర్ వెబ్ సైట్ నందు ప్రతి ఒక్కరు ఏ విధమైన దళారులు, మధ్యవర్తులు లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా అంబాజీ పేట కోకోనట్ పరిశోధన కేంద్రం ప్రతినిధి డాక్టర్ రామానందం మాట్లాడుతూ కొబ్బరి తోటలో చెట్టుకు చెట్టుకు మధ్య వ్యత్యాసం ఉండే ఖాళీ స్థలంలో మొక్కలు నాటడం వలన స్వల్ప పెట్టుబడితో ఎకరాకు లక్ష రూపాయలు వరకు ఆదాయం పొందవచ్చు అని తెలిపారు. అదేవిధం గా సాగు విధానంపై ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ చలపతిరావు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ వో విజయలక్ష్మి, అభ్యుదయ రైతు యెలిశెట్టి.గిరి, నరిసె.అబ్బు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆరోపణలను ఖండించిన

### రాష్ట్ర యస్సీ యస్టీ కమీషన్ సభ్యులు సీవేరి అబ్రహం

అనంతగిరి : అరకు నియోజకవర్గం హుకుంపేట మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యుడు సివేరి అబ్రహం. నిన్న జరిగిన పాడేరు సభలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సివేరి, కిడారి హత్యలకు చంద్రబాబు నాయుడు బాధ్యత వహించాలని చెప్పడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రివర్యులు మాకు అండగా ఉండి మా కుటుంబలను ఆదుకొని పదవులు ఇచ్చి మా తండ్రుల రూపంలో నేనున్నాని మాకు మానసిక స్థైర్యం నింపి మమ్మల్ని ముందుకు నడిపిస్తుంటే ఇలాంటి వ్యాఖ్యలు చేసి ప్రజలకు తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. మా కుటుంబాలు ఎంతో బాధతో ఉంటే కనీసం పరామర్శించడానికి రాని పవన్ చంద్రబాబు నాయుడుని విమర్శించే అర్హత లేదని అన్నారు. ఈ సమావేశంలో సినియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు, బాకురు వేంకటరమణ రాజు, ఎస్టీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కమ్మిడి సుబ్బారావు, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

### పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ఖండించిన

#### గిరిజన సంక్షేమ, ప్రాథమిక ఆరోగ్య శాఖ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

అనంతగిరి: చంద్రబాబు వచ్చిన తర్వాత బాక్సైట్ తవ్వకాల జోవో నిలిపివేశారు. మా నాన్నగారు కూడా బాక్సైట్‌కు వ్యతిరేకంగా గళం ఎత్తారు. ఏజెన్సీలో జాబ్ మేళా, యువ శిక్షణ, నిరుద్యోగ భృతి ద్వారా ముఖ్యమంత్రి ఉపాధి కల్పించి యువతి పక్కదారి పట్టకుండా చూస్తుంది. మా నాన్నగారు, సోమలు కోల్పోవడానికి ముఖ్యమంత్రి కంటే మీరే బాధ్యత వహించాలి. ఆనాడు పాడేరు సభలో శాంతంగా ఉన్న మన్యంలో ఆజ్యం పోసి పవన్ కారణం అయ్యారు. ఆయనే బాధ్యత వహించాలి. ఇద్దరు గిరిజన ఎమ్మెల్యే లు ప్రాణాలు కోల్పోతే కనీసం కుటుంబ పరామర్శకు రాలేని మీరా మన్యం గిరిజనుల గురించి మాట్లాడేది.... ఇటువంటి తప్పుడు ప్రకటనలు మాను కోవాలి అని గిరిజన సంక్షేమ శాఖా మరియు ఆరోగ్య శాఖామంత్రి మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.

## బిక్షగాడు మృతి

యానాం: బిక్షాటన చేసుకుంటున్న గుర్తుతెలియని బిక్షగాడు మృతిచెందినట్లు ఎస్ఐ కట్టా సుబ్బరాజు తెలిపారు. స్థానిక కురసంపేట టైటిల్ లాక్ వద్ద బస్‌షెల్టర్ వెనుక 70 సంవత్సరాలు వయస్సుగల పురుషుని మృతదేహం లభ్యం అయ్యిందన్నారు. శరీరంపై ఎటువంటి అధారాలు లేవని తెలిపారు. బంధువుల ఆచూకి కోసం మూడు రోజులపాటు యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహాన్ని భద్రపరుస్తారు. వివరాలకు యానాం పోలీసుస్టేషన్‌ను సంప్రదించాలన్నారు.

## నేడు జాతీయ ఓటర్స్ దినోత్సవం



పరవాడ: నేడు జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా గురు వారము మండల కేంద్రమైన పరవాడలో గల తహశీల్దార్ కార్య లయంలో అన్ని రాజకీయ పార్టీల లీడర్స్‌తో తహశీల్దార్ కె.వి.వి.శివ సమావేశంఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అదికారణి సునీత, పరవాడ ఎంపిటిసి సభ్యులు పైలశ్రీనువాసురావు, సిరపురపు అప్పలనాయుడు, తాజామాజీ సర్పంచ్ చుక్క రాము నాయుడు, చల్లాకనకారావు, బొండా సన్నిదేముడు, మాణిక్యం తథితర్లు పాల్గొన్నారు.

### ఫార్మసిస్ట్ మాధవికి దేవస్థానం ఈవో అభినందనలు

అన్నవరం : తూ.గో జిల్లా అన్నవరం స్థానిక దేవస్థానం ఆసుపత్రి లో ఫార్మసిస్ట్‌గా పనిచేస్తున్న మాధవి ఇటీవల కర్నూల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్‌లో మూడు గోల్డ్మెడల్ సాధించి జాతీయ స్థాయి పోటీలలో అర్హత సాధించిన మాధవి దేవస్థానం ఈవో త్రినాధరావును కలిశారు. ఈ సందర్భంగా ఈవో త్రినాధరావు మాట్లాడుతూ ఫార్మసిస్ట్ మాధవి యొక్క ప్రతిభను కొనియాడుతూ భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని అన్నారు.అదేవిధంగా ఈమె ఇటు ఉద్యోగానికి అటు క్రీడారంగంలో కూడా మంచి ప్రతిభ కనబరుస్తూ రాష్ట్రస్థాయిలోనూ,జాతీయ స్థాయిలోనూ అన్నవరం ఖ్యాతిని పెంపొందించారు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏసి ఈరంకి.జగన్నాథరావు పిఆర్ఓ తులా.రాముడు పాల్గొని ఫార్మసిస్ట్ మాధవిని అభినందించారు.

### చుక్కల భూముల జాబిత సిద్ధం చేయండి

#### ఆర్డిఓ వసంతరాయుడు

పెద్దాపురం: పెద్దాపురం డివిజన్ పరిధలోగల పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో గల చుక్కల భూములను గుర్తించి వాటి జాబితాను సిద్ధంచేయ్యాలని పెద్దాపురం ఆర్డీవో వసంతరాయుడు ఆదేశాం చారు. డివిజన్‌లోగల 12 మండలాల తహశీల్దారులతో 22-ఎ చట్టంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు నెలాఖరుకు జాబితాను సిద్ధం చెయ్యాలని కోరారు. భూసమస్యల పరిష్కారానికి తహశీల్దారులు చురుకుగా పనిచేయ్యాలని, ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల ప్రక్రియ నేపథ్యంలో నెలాఖరుకు పట్టబద్రుల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆర్డీవో కారు. అనంతరం పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు.

## బి.సి.లకు బరోసా

పెద్దాపురం: మహాత్మా జ్యోతి బాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయంలో విద్యా సంవత్సరం నుండి పెద్దాపురం సుధాకాలనీలో గల బిసి హాస్టల్ భవనం నుండి 6,7 మరియు 8వ తరగతులలో ఇంగ్లీషు మీడియం నందు బిసి గురుకుల పాఠశాల ప్రారంభమైనది. తూర్పుగోదావరి జిల్లాలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో ఇంగ్లీషు మీడియంలో చదువుచూ లక్ష లోపు ఆదాయం ఉన్నవారు దరఖాస్తు చేయుటకు అర్హులు, విద్యార్థి యొక్క ఆదార్ మరియు రేషన్‌కార్డు జెరాక్స్ ప్రతులు జతచేసి పూర్తిచేసిన దరఖాస్తును పాఠశాల కార్యాలయంలో అందచేయవలెను. ఇతర వివరాలకు ప్రధానాచార్యులు ఎర్నెస్ట్ సికెపి. సెల్ నెం. 8919591307 వారి సంప్రదించవచ్చును.

## దొంగిలించిన బైక్ స్వాధీనం



కాట్రేనికోన : కాట్రేనికోన మండలంలో నడవపల్లి గ్రామ పరిధి లచ్చిరాజు చెరువు లో సంక్రాంతి పండుగ రోజుల్లో దొంగతనానికి గురైన బైక్‌ను కాట్రేనికోన ఎస్సై సుభాకర్ చెయ్యేరు గ్రామంలో విఆర్ఓ సహాయంతో పట్టుకున్నారు. మామిడిశెట్టి సురేష్(సూరి) అనే యువకు డు వద్ద బైక్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపించినట్లు ఎస్సై తెలిపారు. అతి త్వరలోనే దొంగతనానికి గురైన బైక్‌ను పట్టుకోవడంతో ఎస్సై సుభాకర్‌ను పలువు రు అభినందించారు.

## ట్రాఫిక్ నియమాలు విధిగాపాటించాలి

### -ఎస్సై అలీఖాన్




కాకినాడ రూరల్: ఆటోడ్రైవర్లు ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ యూని ఫామ్ ధరించాలని కాకినాడ ఒకటవ పట్టణ ఎస్సై అలీఖాన్ పేర్కొన్నారు. గురువారం జిల్లా పరిషత్ సెంటర్ వద్ద ఎస్పీ విశాల్ గున్నీ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ డీఎస్పీ సత్యనారాయణ సూచనలతో ఒకటవ పట్టణ ట్రాఫిక్ ఎస్సై అలీఖాన్ ఆటోడ్రైవర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ఆటోలు నడిపితే ప్రమాదాలు నివారించవచ్చన్నారు. పరిమితికి మించి స్కూలు పిల్లలను ఎక్కించడం నిషేదమని అటువంటి వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ఆటో నిలుపవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఆటో డ్రైవర్లు ప్యాసింజర్లను, డ్రైవర్‌కు ఇరు వైపుల కూర్చోబెట్ట వద్దని అలా కూర్చోవడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. ప్రతి ఒక్కరు ఆటోకి సంబంధించిన రికార్డును సక్రమంగా ఉంచుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు కొన్ని సమస్యలను ఎస్సై దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎస్సై ఉన్నతాధికారులకు తమ సమస్యలను వివరించి సమస్యలను పరిష్కరిం చే దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్స్, ఆటో యూనియన్ ప్రెసిడెంట్‌లు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీర్లు నిరవధిక నిరాహారదీక్ష

యానాం: అపరిష్కృతంగా ఉన్న ఇంజనీర్ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలంటూ ఇంజనీర్లు నిరవధిక నిరాహారదీక్ష చేపట్టారు. గురువారం ఉదయం స్థానిక ప్రజాపనుల శాఖ కార్యాలయం ఎదుట ఒక్కోరోజు నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షను ఉద్దేసించి వారు మాంట్లాడుతూ ప్రజా పనుల శాఖలో అన్ని ఖాళీ పోస్టులను తక్షణం భర్తీచేయాలని, పదోన్నతులను వెంటనే కల్పించాలని ప్రజా పనుల శాఖలో ఇప్పటివరకు ఇవ్వవలసిన వేతన బకాయిలు వెంటనే విడుదలచేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షకు కాంట్రాక్టుర్ల ఆసోసియేషన్ సభ్యులు, వివిధ ఉద్యోగ సంఘాల సభ్యులు తమ మద్దతుతెలిపారు. ఈ దీక్షా శిబిరంలో ప్రజాపనుల శాఖ ఎఇ ధారా సుబ్బరాజు, జెఇలు ఎంవై హుస్సేన్, డి. బాలరాజు, కె. నాగరాజు, కె. వెంకన్నబాబు, పి. భాస్కరరావు, ఎ. వీరాస్వామిలు ఉన్నారు. వీరికి మద్ధతు తెలిపినావారిలో పి. దేవప్రసద్, డి. సత్తిబాబు, ఎ. సత్తిబాబు, టిఎస్ రాజేశ్వరరావు, ఎస్. బాబు, బి. సత్యనారాయణ బాబ్జి, పలువురు రాజకీయ నాయకులు ఉన్నారు.

## అన్నవరం హైస్కూల్‌లో స్టడీ మెటీరియల్ పంపిణి



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం హైస్కూల్ విద్యార్థులకు 2019 మార్చి ఎస్ఎస్ సి పరీక్షలకు హాజరగు విద్యార్థిని,విద్యార్థుల కోసం జిల్లా పరిషత్ వారిచే తయారు చేయబడిన ఎస్-ఎస్ సి స్టడీ మెటీరియల్ ను 36 మంది అన్నవరం హైస్కూల్ విద్యార్థులకు శంఖవరం మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి. సత్య నారాయణ చేతులు మీదుగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా హైస్కూల్ హెడ్మాస్టర్ శ్రీమతి నిర్మలా కుమారి మాట్లాడుతూ ఈ స్టడీ మెటీరియల్ చాలా ఉపయోగకరమైనదని కావున ప్రతీ విద్యార్థి ఈ యొక్క స్టడీ మెటీరియల్‌ను అనుసరిస్తే రానున్న పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్దానిక తెలుగు దేశం నాయకులు రాజాల.చిట్టిబాబు, బండారు. సురేష్, రవి మాష్టారు, ప్రసాద్, రమేష్ తది తరులు పాల్గొన్నారు.

## రక్షణ రంగ పరిరక్షణ, నూతన పెన్షన్ స్కీమ్ రద్దు




విశాఖపట్నం: మూడు డిఫెన్స్ ఫెడరేషన్ ఇచ్చిన 3 రోజుల సమ్మె పిలుపును అందుకుని మొదటిరోజు 85 శాతం మంది కార్మికులు విధులకు హాజరుకాకుండా సమ్మెను విజయవంతం చేశారు. రెండవ రోజు కూడా ఎక్కు వ సంఖ్యలో కార్మికులు స్వచ్ఛందంగా విధులకు గైర్హాజరయ్యారు. మొదటి రోజు విధలకు హాజరైన కార్మికులు రెండవ రోజు సమ్మెలో పాల్గొనడం శుభపరిణామం, గురువారం ఉదయం నాలుగు గంటలనుండి కార్మికులు ప్రధాన గేటు వద్దకు చేరుకొని సంఘీభావం తెలియజేశారు. ఉదయం జరిగిన బహిరంగ సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జగ్గునాయుడు, ఎన్‌సిఇ యునియన్ అధ్యక్షులు రెడ్డి వెంకటరావు, ఐఎన్‌సిఇ యునియన్ ప్రధాన కార్యదర్శి ఎస్ రెడ్డి, బిఎంఎస్ నాయకులు విద్యాసాగర్, టిఎన్‌టియుసి నాయుకులు జగదీశ్వరరావు, వైఎస్ఆర్‌టియుసి నాయకులు శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు సమ్మె విజయవంతంగా జరిగిందని ఇదే స్పూర్తితో మూడో రోజు కూడా విజయవంతం చేయాలని తద్వారా డిఫెన్స్ ప్రైవేటీకరణ ఆపుదల, నూతన పెన్షన్ స్కీమ్ రద్దవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సభలో అన్ని యూనియన్‌ల నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# స్నేహితుడిని చంపి ముక్కలుగా కోసి ఆపై ఏంచేశాడో తెలుసా..?



ముంబై: రోజురోజుకీ మానవ సంబంధాలు మరుగున పడుతున్నాయి. అసలు సంబంధాలకు విలువ లేకుండా పోతోంది. ప్రాణాలు అంటే లెక్కలేకుండా పోతోంది. చాలా సింపుల్‌గా హత్యలకు పాల్పడుతున్నారు. సొంత కుటుంబంలోని వారినే కొందరు హత్య చేస్తుండగా మరికొందరు స్నేహితులనే హత్య చేస్తున్నారు. తాజాగా ఓ స్నేహితుడిని హత్య చేసిన ఉదంతం ముంబైలో ఆలస్యంగా వెలుగు చూసింది. కొల్వాద్కర్‌ను తోసేసిన పింటూ శర్మ ముంబైలో నివసించే పింటు శర్మ (42), గణేష్ కోల్వద్కర్ (58)స్నేహితులు. ముంబై నగర శివారులో ఉండే విరార్‌లో వీరు నివాసం ఉంటున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. కోల్వద్కర్ త్వరలోనే పెళ్లి చేసుకోవాల్సి ఉంది. ఇందుకోసం పింటు శర్మ నుంచి రూ.లక్ష బదులు తీసుకున్నాడు కోల్వద్కర్. తీసుకున్న అప్పులో రూ.40వేలు తిరిగి చెల్లించాడు. గతేడాది డిసెంబర్ 16న శర్మ, విరార్ ప్రాంతంలోని కొల్వాద్కర్ నివాసంలో కలిశాడు. ఇద్దరు అప్పటి వరకు బాగానే మాట్లాడుకున్నారు. అదే సమయంలో కొల్వాద్కర్ లేటు వయసులో వివాహం చేసుకుంటున్నాడంటూ అవహేళన చేశాడు పింటూ శర్మ. అంతేకాదు పెళ్లి అయితే తన భార్య అక్రమ సంబంధం కూడా పెట్టుకునే అవకాశం ఉందంటూ గేలి పట్టించాడు. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య సంభాషణ జరుగుతుండగా శర్మ, కొల్వాద్కర్‌ను తోశాడు. గోడకు కొల్వాద్కర్ తల బలంగా కొట్టుకోవడంతో ఆయన అక్కడికక్కడే మ ృతి చెందాడు. బ్లేడుతో శరీరాన్ని 200 ముక్కలు చేసిన శర్మ ఇక మ ృతి చెందిన స్నేహితుడిని చూసి భయపడ్డాడు శర్మ. విషయం బయటకు పొక్కకముందే కొల్వాద్కర్ శరీరాన్ని బ్లేడుతో చిన్న ముక్కలుగా కోశాడు. దాదాపు 200 కు పైగా ముక్కలుగా కోశాడు. అది ఒక్కరోజులో కోయలేదు. దాదాపు నాలుగు రోజుల పాటు శరీరాన్ని చిన్న ముక్కలుగా కోశాడు. అలా చిన్న ముక్కలుగా కోశాక టాయ్‌లెట్లో వేసి ఫ్లష్ చేశాడు. ఇక పెద్ద ముక్కలుగా ఉన్న వాటిని తనతో పాటే తీసుకెళ్లి లోకల్ ట్రైనులో నుంచి బయటకు విసిరేశాడు. డ్రైనేజీలో ఎముకలు ఇరుక్కోవడంతో బయటపడ్డ అసలు విషయం తప్పుచేసిన ప్రతివాడు ఎక్కడో ఒక దగ్గర చిన్న క్లూ వదిలేసి వెళతాడు. కోల్వాద్కర్ శరీరాన్ని చిన్న ముక్కలుగా కోసి టాయ్‌లెట్‌లో పడేసి ఫ్లష్ చేశాడు. అయితే శరీరంలోని ఎముకలు, ఇతర భాగాలు డ్రైనేజీలో అడ్డుపడటంతో డ్రైనేజీ నీళ్లు బయటకు పొంగాయి. దీంతో డ్రైనేజీ క్లీన్ చేసేందుకు వచ్చిన వ్యక్తులు ఈ శరీర భాగాలను కనుగొనడంతో అసలు సంగతి ఆలస్యంగా వెలుగు చూసింది. వెంటనే పింటూ శర్మను పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

# సమయం ఆసన్నమైంది: మూడు ఫార్మాట్లకు వీడ్కోలు పలికిన బోథా



హైదరాబాద్: దక్షిణాఫ్రికా మాజీ ఆల్‌రౌండర్ జోహాన్ బోథా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ మేరకు తాను అన్ని ఫార్మాట్ల నుంచి వైదొలుగుతున్నట్లు అధికారిక ప్రకటన చేశాడు. ఈ ఏడాది బిగ్‌బాష్ లీగ్(బీబీఎల్)లో భాగంగా హెుబార్ట్ హరికేన్స్‌కు ప్రాతినిథ్యం వహించిన బోథా బుధవారం సిడ్నీ సిక్సర్స్‌తో మ్యాచ్ అనంతరం తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని తెలిపాడు. ఈ సందర్భంగా బోథా మాట్లాడుతూ "ఇదొక ఎమోషనల్ మూమెంట్. నా కెరీర్‌లో తదుపరి ఫేజ్‌కు సమయం ఆసన్నమైందని భావించే ఈ నిర్ణయం తీసుకున్నా. గత 19 ఏళ్లుగా క్రికెట్ నా జీవితంలో కలిసిపోయింది" అని 36 ఏళ్ల బోథా పేర్కొన్నాడు. తన చివరి మ్యాచ్‌లో బోథా ఒక్క వికెట్ కూడా తీయక పోయాడు. 2005 నుంచి 2012 వరకూ దక్షిణాఫ్రికా జట్టు ప్రాతినిథ్యం వహించిన బోథాకు 2016లో ఆస్ట్రేలియా పౌరసత్వం లభించింది. దక్షిణాఫ్రికా తరఫున 78 వన్డే మ్యాచ్‌లు, 40 టీ20 మ్యాచ్‌లు, 5 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. దక్షిణాఫ్రికా తరుపున 10 వన్డేలకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు.

2009లో బోథా నేత ృత్వంలోని దక్షిణాఫ్రికా జట్టు నంబర్‌వన్ ర్యాంకును సొంతం చేసుకుంది. ఆ సిరీస్‌లో దక్షిణాఫ్రికా 4-1తో ఆసీస్‌పై గెలిచి అగ్రస్థానంలో నిలిచింది.

# నిన్న కరక్కాయ.. నేడు వేరుశనక్కాయ.. మరో మల్టీ లెవెల్ మోసం



హైదరాబాద్ : కాదేదీ మోసానికి అనర్హమన్నట్లుగా తయారయ్యారు మోసగాళ్లు. నమ్మినోళ్లను నట్టేట ముంచుతూ కోట్లు కూడబెడుతున్నారు. ప్రతినిత్యం మోసాల కథలు వెలుగుచూస్తున్నా.. జనాల్లో మాత్రం అవగాహన పెరగడం లేదు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు అంటూ ఆశచూపే మోసగాళ్లను గుడ్డిగా నమ్ముతున్నారు. వేలు, లక్షలు పెట్టుబడులుగా పెడుతున్నారు. మల్టీ లెవెల్ స్కీముల్లో మహా మోసం దాగి ఉందని తెలిసినా.. కథ మళ్లీ మొదటికే వస్తోంది. తీరా చేతులు కాలాక లబోదిబోమంటున్నారు. టెక్నాలజీ పెరిగి అరచేతిలోకి ప్రపంచం వచ్చినా.. ఇంకా మోసపోతూనే ఉన్నారు పబ్లిక్. పల్లికాయల పేరుతో జనాల సొమ్ముకు ఎసరు పెట్టింది గ్రీన్ గోల్డ్ బయోటెక్ సంస్థ. గ్రీన్, గోల్డ్ అంటూ సంస్థ పేరులో పచ్చదనం కనిపిస్తున్నా.. లోపల మాత్రం అంతా మాయే. పల్లీలు మావే, మిషన్ మాదే.. మీరు చేయాల్సిందల్లా నూనే తీసి మాకు అమ్మడమే అంటూ ప్రకటనలు అదరగొట్టారు నిర్వాహకులు. నూనె తీయగా వచ్చే పిప్పిని కూడా వదిలిపెట్టం, అది కూడా కొంటామంటూ జనాలను ఆశల పల్లకిలో ఊరేగించారు. అదంతా నిజమని తమ దగ్గరకు వచ్చేవారికి అసలు కథ వినిపించేవారు. సంస్థ లాభాల్లో నడుస్తోందని, తమతో కలిసి వస్తే మీకు ప్రయోజనాలు ఉంటాయని నమ్మించారు. డిపాజిట్లు, స్కీములు, చైన్ లింకుల పరమ పద సోపానాలు... ఇలా కోట్ల రూపాయలు వసూలు చేశారు. నెలనెలా 5 వేల రూపాయలు కడితే రెండేళ్లలో 20 లక్షలు మీ సొంతమంటూ ఊరించారు. అంతేకాదు లక్షకు 10వేలు, 2 లక్షలకు 20వేల రూపాయలు ఇస్తామంటూ భారీమొత్తంలో డిపాజిట్లు సేకరించారు. హైదరాబాద్ లోని ఉప్పల్ కేంద్రంగా సాగిన ఈ సంస్థ కార్యకలాపాలు తక్కువ సమయంలో రాష్ట్ర సరిహద్దులు దాటాయి. తెలంగాణ నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి కూడా కోట్లల్లో సొమ్ము వసూలు చేశారు. వేల సంఖ్యలో బాధితులున్నట్లు తెలుస్తోంది. జనాలను నమ్మించడానికి బాండు పేపర్లను అస్త్రంగా వాడుకున్నారు. బాండ్ పేపర్ ఒప్పందం అనేసరికి చాలామంది ఈ సంస్థను గుడ్డిగా నమ్మారు. పల్లీల నుంచి తీసిన నూనెను లీటర్ 35 రూపాయల చొప్పున కొంటామని, పిప్పిని కిలో 20 రూపాయల చొప్పున తీసుకుంటామని అగ్రిమెంట్లు రాసి ఇచ్చారు నిర్వాహకులు. అంతేకాదు డిపాజిట్ల కింద తీసుకున్న డబ్బులకు సైతం ఎంత తిరిగి చెల్లిస్తామనేది బాండ్లు రాసి ఇచ్చారు. కార్లు, విదేశీ టూర్లంటూ చైన్ లెవెల్ మార్కెటింగ్ తో జనాలకు వల విసిరారు. హైదరాబాద్ సరూర్ నగర్ కు చెందిన ఓ వ్యాపారి భార్య... గ్రీన్ గోల్డ్ బయోటెక్ సంస్థ ఎండీ జిన్నా శ్రీకాంత్ ను



కలిశారు. ఆయన సూచన మేరకు మేనేజర్ భాస్కర్ యాదవ్ తో మాట్లాడి లక్ష రూపాయలు చెల్లించారు. ఆ మేరకు అగ్రిమెంట్ కూడా రాసి ఇచ్చారు నిర్వాహకులు. అయితే నెల గడిచాక... ఇస్తామన్నా డబ్బులు ఇవ్వకుండా తప్పించుకుంటున్నారు. దీంతో విసిగిపోయిన ఆ వ్యాపారి ఉప్పల్ పోలీసులను ఆశ్రయించడంతో గ్రీన్ గోల్డ్ గొలుసు కట్టు డొంక కదిలింది. బాధితుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. నిజామబాద్ జిల్లాకు చెందిన ఆ సంస్థ యజమాని శ్రీకాంత్ పరారీలో ఉన్నాడు. అతడిపై గతంలోనూ చైన్ లెవెల్ మార్కెటింగ్ కేసులున్నట్లుగా తెలుస్తోంది.

# ఈ ఓటిపితో స్కామ్‌తో జాగ్రత్త?


ఆన్‌లైన్ బ్యాకింగ్ మోసాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. తాజాగా వెలుగుచూసిన నయా స్కామ్‌లో భాగంగా వన్ టైమ్ పాస్‌వర్డ్‌లను సైతం హ్యాకర్లు కొల్లగొట్టేస్తున్నారు. టు-ఫాక్టర్ అథంటికేషన్‌ను కలిగి ఉండే వన్ టైమ్ పాస్‌వర్డ్‌లను అంత సులువుగా హ్యాక్ చేయటం కుదరదు. అలాంటిది, వీటిని కూడా హ్యాకర్లు రాబట్టేస్తున్నారు. ముఖ్యంగా ఈ తరహా స్కామ్‌కు బెంగుళూరు వాసులు ఎక్కువగా బలైపోతున్నారు. ఈ ప్రమాదకర ఓటీపీ స్కామ్ గురించి పలు ఆసక్తికర వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.. ఈ వన్ టైమ్ పాస్‌వర్డ్‌లను హ్యాకర్లు చాలా స్మార్ట్‌గా దొంగిలించేస్తున్నారు. బాధితుల ఫోన్‌లలో మాల్వేర్‌లను ఇన్‌స్టాల్ చేయటం లేదా బ్యాంక్ ఉద్యోగులుగా పరిచయం చేసుకుని వారి వద్ద నుంచి ఓటీపీలను కొల్లగొట్టేస్తున్నారు. ఈ తతంగం మొత్తం ఎలా జరుగుతుందంటే? ముందుగా బాధితుడికి ఓ వ్యక్తి ఫోన్ చేసి, తాను బ్యాంక్ ఉద్యోగినని నమ్మబలికే ప్రయత్నం చేస్తాడు. ఆ తరువాత బ్యాంక్ డెబిట్ లేదా క్రెడిట్ కార్డ్‌లను అప్‌గ్రేడ్ చేస్తున్నామంటూ చెబుతారు. ఈ ప్రాసెస్‌లో భాగంగా డెబిట్ లేదా క్రెడిట్ కార్డ్ నెంబర్, సీవీవీ, ఎక్స్‌పైరీ తేదీలను అడుగుతారు. ఇవి తెలుసుకున్న తరువాత ఆయా కార్డులతో లింక్ అయి ఉన్న మొబైల్ నెంబర్‌కు ఓ ఎస్ఎంఎస్‌ను పంపుతున్నామని, ఆ ఎస్ఎంఎస్‌లో కన్ఫర్మేషన్ లింక్ ఒకటి ఉంటుందని, ఆ లింక్ పై క్లిక్ చేసినవెంటనే అప్ గ్రేడ్ ప్రాసెస్ పూర్తవుతుందని వారు చెబుతారు.

# వెంకీ అట్లూరి దర్శకత్వంలో..?



అర్జున్‌రెడ్డి, గీత గోవిందం, టాక్సీవాలా వంటి వరుస విజయాలతో స్టార్ హీరోల సరసన నిలిచారు విజయ్ దేవరకొండ. క్రేజీ కథానాయకుడిగా పేరు తెచ్చుకున్న ఆయన ప్రస్తుతం శ్రీధర్ తుమ్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న డియర్ కామ్రేడ్ చిత్రంలో నటిస్తున్నారు. మైత్రీమూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్నది. కాకినాడ నేపథ్యంలో సాగే ఈ సినిమా చిత్రీకరణ చివరిదశకు చేరుకుంది. కాగా ఈ చిత్రం తరువాత మళ్లీ మైత్రీ మూవీమేకర్స్‌కే విజయ్ దేవరకొండ మరో చిత్రాన్ని చేయబోతున్నారు. ఈ చిత్రానికి యంగ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహించే అవకాశం వుందని తాజాగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఈ చిత్రానికి హీరో అనే సరికొత్త టైటిల్‌ని చిత్ర బ ృందం రిజిష్టర్ చేయించినట్లు తెలిసింది. తొలిప్రేమ చిత్రంతో దర్శకుడిగా తొలి విజయాన్ని సొంతం చేసుకున్న వెంకీ అట్లూరి ప్రస్తుతం అఖిల్ హీరోగా మిస్టర్ మజ్ను చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# బాలీవుడ్‌లో దర్శకత్వం!



నృత్య నిర్దేశకుడిగా, నటుడిగా, దర్శకుడిగా దక్షిణాది పరిశ్రమలో రాణించిన రాఘవ లారెన్స్ త్వరలో బాలీవుడ్‌లో మెగాఫోన్ పట్టబోతున్నారు. స్వీయ దర్శకత్వంలో ఆయన నటించిన కాంచన చిత్రం మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమా రీమేక్ ద్వారా ఆయన హిందీ చిత్రసీమలో దర్శకుడిగా అరంగేట్రం చేయబోతున్నారు. ఇందులో అక్షయ్‌కుమార్ కథానాయకుడిగా నటించనున్నట్లు సమాచారం. కాంచన సినిమాలోని శరత్‌కుమార్ పాత్రకోసం ప్రముఖ బాలీవుడ్ కథానాయకుడిని సంప్రదించినట్లు తెలిసింది. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాల్ని త్వరలో ప్రకటించనున్నారు.

# చిత్రభాను

## నా విషయంలో అవి శత్రువులు!



**అక్కినేని నటవారసుడిగా అఖిల్ చిత్రంతో తెరంగేట్రం చేశారు యంగ్ హీరో అఖిల్ అక్కినేని. తొలి సినిమా పరాజయంతో చాలా నేర్చుకున్నానని, ఎంత ఫ్యామిలీ నేపథ్యం వున్నా ప్రేక్షకులు తనని నమ్మి థియేటర్‌కు రావాలంటే కొంత సమయం పడుతుందని, తాజా చిత్రం విషయంలో మంచి నమ్మకంతో వున్నానని చెబుతున్నారాయన. అఖిల్ అక్కినేని నటించిన తాజా చిత్రం మిస్టర్‌మజ్ను. వెంకీ అట్లూరి దర్శకుడు. శ్రీవెంకటేశ్వర సినీచిత్ర పతాకంపై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం రేపు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హీరో అఖిల్ అక్కినేని పాత్రికేయులతో ముచ్చటించారు. ఆ విశేషాలివి.**

**సినిమా విడుదలవుతోందంటే ఒత్తిడి ఏమైనా ఫీలవుతున్నారా?**

-గత చిత్రాలతో పోలిస్తే ఈ సినిమా విషయంలో చాలా ఒత్తిడిగానే ఫీలవుతున్నాను. అయితే ఈ సారి మాత్రం ఫ్యాన్స్ గట్టిగా కొట్టాలని కాన్ఫిడెంట్‌గా చెబుతున్నారు.

**వెంకీ మూడేళ్ల క్రితం కథ చెప్పారన్నారు. కథ నచ్చితే ఇంత కాలం ఎందుకు ఆగాల్సి వచ్చింది?**

-అప్పటికే వి.వి.వినాయక్‌తో ఓ సినిమా అంగీకరించి వున్నాను. ఆ సినిమా తరువాత మా సొంత సంస్థలో మా నాన్న ఓ సినిమా ప్లాన్ చేశారు. ఈ రెండూ పూర్తి కావాలంటే మూడేళ్లు పడుతుంది. ఈ విషయం వెంకీతో అప్పుడే చెప్పాను. ఇద్దరం ఫ్రీ అయిన తరువాతే ఈ సినిమా చేద్దామన్నాడు. ఆ కారణంగానే నాతో వెంకీ సినిమా చేయడానికి ఇన్నేళ్లు ఎదురుచూడాల్సి వచ్చింది.

**గత రెండు చిత్రాలతో పోలిస్తే ఈ సినిమా మీకు ఏ విషయంలో ఛాలెంజింగ్‌గా అనిపించింది?**

-సినిమా తొలి భాగం మొత్తం నా పాత్ర ఆధారంగానే సాగుతుంది. ఇదొక ప్యూర్ లవ్‌స్టోరి. అయినా తొలి 30 నిమిషాల తరువాతే ప్రేమకథ మొదలవుతుంది. నా గత చిత్రాలతో పోలిస్తే అన్ని రకాల ఎమోషన్స్ వున్న సినిమా. కుటుంబ భావోద్వేగాల్ని కథలో మిళితం చేసిన తీరు నాకు బాగా నచ్చింది. నా గత చిత్రాల్లో నేను పోషించిన పాత్రలకు చాలా భిన్నంగా కొత్త పంథాలో సాగే పాత్రలో నటించాను. సినిమాలో ప్లేబాయ్ విక్కీగా కనిపిస్తాను. ఆ పాత్రను తెరపైకి మరింత ప్రభావవంతంగా తీసుకురావడానికి చాలానే శ్రమించాను. నటుడిగా నాకు ఓ ఛాలెంజ్‌గా భావించి చేశాను.

**మూడవ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమాతో అఖిల్ హిట్ కొట్టాలనే అంచనాలు ఏర్పడ్డాయి? కదా?**

-మితి మీరిన అంచనాలు, ఒత్తిడి అనేవి నా విషయంలో శత్రువులు. అంచనాల కోసం కాకుండా నా వంతు బెస్ట్ ఏం ఇవ్వాలో దాని గురించే ఎక్కువగా ఆలోచించాలనుకున్నాను. కెరీర్ ప్రారంభం నుంచి భారీ హిట్ కొట్టాలనే హైప్ ఎందుకు క్రియేట్ అయ్యిందో...ఎలా వచ్చిందో కానీ మొత్తానికైతే నా సినిమా అంటే భారీ స్థాయిలోనే వుంటుందనే అంచనాలు ఏర్పడ్డాయి. అది నా పొరపాటో ఏమో తెలియడం లేదు.

**గత చిత్రాల ఫలితాల్ని దృష్టిలో పెట్టుకుని మీలో ఏమైనా మార్పులొచ్చాయా?**

-అనుభవాన్ని బట్టే మనలో మార్పులు అనేవి చోటు చేసుకుంటాయి. నేను నటించిన తొలి సినిమా అఖిల్ బాక్సాఫీస్ వద్ద దారుణంగా ఫ్లాప్ అయింది. దాని నుంచి బయటికి వచ్చి హలో చేయడానికి చాలా సమయం పట్టింది. రెండవ సినిమా ఫలితంతో నాపై నాకు నమ్మకం ఏర్పడింది. ఈ సినిమా విజయం ప్రేక్షకుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాననే ధైర్యాన్నిచ్చింది.

**హలో మీరు ఆశించిన స్థాయిలోనే విజయం సాధించిందని అనుకుంటున్నారా?**

-హలో ఓ రేంజ్‌లో హిట్ అవుతుందని ఆశించాం కానీ ఆ స్థాయి విజయాన్ని సాధించని మాట నిజమే. నాకు ఎంత ఫ్యామిలీ సపోర్ట్ వున్నా, స్టార్ హీరో కుమారుడిని అయినా నన్ను నమ్మి ప్రేక్షకులు థియేటర్‌కు రావాలంటే నా ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ కొంత వరకే పనిచేస్తుంది. అయితే ప్రేక్షకుల్లో నమ్మకాన్ని కలిగించడానికి మాత్రం కొంత సమయం ఖచ్చితంగా పడుతుంది.

**ఈ సినిమా విషయంలో గట్టి నమ్మకంతో వున్నారా?**

-ఇదొక ఎంటర్‌టైనర్. ప్రస్తుతం ప్రేక్షకులు ఎంటర్‌టైన్ చేసే చిత్రాలనే కోరుకుంటున్నారు. హ్యూమర్, ఫ్యామిలీ ఎమోషన్స్ వున్న చిత్రాలనే ఎక్కువగా ఆదరిస్తున్నారు. ఇవే అంశాలతో ఈ సంక్రాంతికి విడుదలైన ఎఫ్2 విజేతగా నిలిచింది. ఎంటర్‌టైన్‌మెంట్‌ను ఆశిస్తూ థియేటర్‌కు ఎవరైతే ప్రేక్షకులు వస్తున్నారో వారిని సంతృప్తి పరచాలన్న ఉద్దేశంతో చేసిన సినిమా మిస్టర్ మజ్ను.

**సినిమాలో మీ పాత్ర చిత్రణ ఎలా వుంటుంది?**

-దర్శకుడు వెంకీ అట్లూరి ఓ క్లాసిక్ చిత్రాన్ని తీసుకుని తన పంథాలో ఆవిష్కరించారు. నాన్న నటించిన నిన్నే పెళ్లాడుతా, మన్మథుడు, త్రివిక్రమ్‌గారి చిత్రాల స్ఫూర్తితోనే వెంకీ ఈ చిత్రాన్ని రూపొందించాడు. అలా అని ఏ సన్నివేశాన్ని కాపీ చేయలేదు కానీ స్ఫూర్తిగా మాత్రం తీసుకున్నాడు. ఈ సినిమాకు ముందు వెంకీ మామూలుగా తెలుసు. అయితే ఈ సినిమాతో మాత్రం నాకు మంచి మిత్రుడయ్యాడు.

**ప్రీరిలీజ్ వేడుకలో ఎన్టీఆర్ మీరు ఆత్మవిమర్శ చేసుకున్నారని చెప్పడానికి కారణం?**

-ఎన్టీఆర్ సాధారణంగా ఎవరిని పొగడరు. తను చెప్పినట్టు నన్ను నేను ఆత్మవిమర్శ చేసుకుంటా. తప్పుల నుంచి చాలా నేర్చుకునే ప్రయత్నం చేస్తా. తొలి సినిమా ఫలితంతో చాలా నేర్చుకున్నాను. స్టార్ హీరోలకు ఫ్లాప్ వస్తే అందులోంచి తేరుకోవడానికి చాలా సమయం పడుతుంది.

అయితే నేను స్టార్ హీరోను కాదు కాబట్టి త్వరగానే కోలుకున్నాను. తొలి సినిమా ఫ్లాప్ రావడం వల్ల నేను కొంచెం మానసికంగా దృఢంగా తయారయ్యాను.

# మధురవాడ అభివృద్ధి అంటే ఇదేనా...!



మధురవాడ: సువిశాల విశాఖ సాగరతీరంలో పచ్చని కొండలమధ్య మదినిఁదోచి మధురానుభూతినిచ్చే వాడగా ప్రసిద్ధిగాంచిన మధురవాడ సరిగ్గా పదేళ్ల కిందట విద్యకైనా , వైద్యానికైనా చివరికి ఏ చిన్న పనికైనా పదికిలోమీటర్ల దూరంలో ఉన్న పట్టణానికి పరుగుతీయాల్సిందే కానీ ఇప్పుడు అ పరిస్థితి లేదు. ఒకప్పుడు 10 వేలమంది జనంతో కలిగివున్న ఈ ప్రాంతం ఇపుడు సుమారు 80 వేల మందితో హడావిడిచేస్తుంది.

ఐటి హబ్, ఇంజనీరింగ్ కళాశాలలు, కార్పొరేట్ వైద్యం, 24 గంటలు మందుల దుకాణాలు, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, ఆధునిక వసతుల కలిగిన కళ్యాణమండపాలుతో పాటు మరెన్నో వెలిసాయి. ఎన్నో ఒడిదిడుకులు ఎదుర్కొని వడివడిగ అడుగులు వేస్తూ సుమారు 300 కోట్ల రూపాయలుతో అభివృద్ధి జరిగిందని గణాంకాలు చెబుతున్నాయి.

అయితే ఐటి పార్క్ వొచ్చింది కానీ స్థానిక యువతకు ఉద్యోగాలులేవు, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వుంది కానీ పిల్లలకు కనీసం క్రీడాప్రాంగణాలు, పార్కులుగాని లేవు, జీవీఎంసీ లెక్కల ప్రకారం సుమారు 25 పైగా పార్కులు వున్నాయి, వాటిలో 5 మాత్రమే ఉపయోగంలో వున్నాయి, ఆశించిన స్థాయిలో ప్రభుత్వ వైద్య సహాయం అందుబాటులోలేనందున కార్పొరేట్ ఆసుపత్రులపై ఆధారపడవలసిన దుస్థితి నెలకొంది , సామాన్యులకు అందనంత ఎత్తులో విద్య వుంది, మాల్స్ వున్నాయి కానీ వారాంతపు సంతే ముద్దు, అపార్టుమెంట్లు వొచ్చాయి గెడ్డలు కనుమరుగైపోయాయి.

కబ్జాల పుణ్యమాఅని కొండలు అంతరించిపోయాయి, పెరిగిన జనాభాకు అనుగుణంగా రహదారులు, తాగునీటి వసతి ,వీధి దీపాలు ,పార్కులు, రవాణా వంటివి గణనీయంగా మెరుగుపడాలి ఇప్పటికైనా అభివృద్దే తమ అజెండాగా చెప్పుకొనే మనపాలకులకు ఇప్పటికైనా వీటిపై ద్రుష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.



రాష్ట్ర మహిళ కాంగ్రేస్ అధ్యక్షురాలుగా నియమితులఅయిన పెడాడ రామణికుమారిని విజయవాడ కాంగ్రేస్ పార్టీ ఆఫీసు లో కలిసి స్వీట్స్ తినిపిస్తున్న విశాఖ నగర యువజన విభాగం అధ్యక్షుడు కంపర సత్తిబాబు, బేహారా యువసేన సభ్యులు

# మహిళలు చట్టాలను సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలి

## ఐసిడిఎస్ అర్బన్ -1 ప్రాజెక్ట్ అధికారిణి ఎస్.పద్మావతి



కంచరపాలెం : మహిళల రక్షణకు ప్రభుత్వాలు ఎన్నో చట్టాలను రూపొందించిందన ఆయా చట్టాలను ఉపయోగించుకొని సమాజంలో స్త్రీ ఒక శక్తిలా ఎదగొచ్చని ఐసిడిఎస్ అర్బన్ -1 ప్రాజెక్ట్ అధికారిణి ఎస్.పద్మావతి పేర్కొన్నారు. ఈ మేరకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భేటి బచావో - భేటి పడవో (ఆడపిల్లలను రక్షిసాధం ఆడపిల్లలను చదివిద్దాము) కార్యక్రమంలో బాగంగా గురువారం ఉదయం జీవీఎంసీ 40 వ వార్డు పరిది మర్రిపాలెం వద్దనున్న ప్రతిభ స్కూల్ లో విద్యా ర్థులకు ప్రస్తుతం ఉన్న చట్టాలపై ఆమే అవగహన కల్పించారు. ఈసందర్బంగా ఆమే మాట్లడుతూ ఆడ పిల్లలను భారంగా బావిస్తున్న పరిస్థితుల నుంచి వారికి రక్షణ కల్పించడంతో పాటుగా సమాజంలో వారి ఆవశ్యకత, చదువుకోవడం వలన కలిగే ప్రయోజనం గురించి అందరికీ విస్తరించాలనే ఉదేశంతో కేంద్ర ప్రభుత్వం భేటి బచావో - భేటి పడావో కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. నిత్యం ఎక్కడో ఒక చోట బాలికలు, మహిళ లపై దాడులు జరుగుతున్న ఘటనలు వెలుగుచూస్తూనే ఉన్నాయి. ఇంటా, బయటా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూనే ఉంటున్నారు. ముఖ్యంగా లైంగిక వేధింపులు, దాడులు నిత్యకృత్యంగాతయారయ్యాయన్నారు. స్త్రీలు మానసి కంగా, శారీరకంగా అనేక రూపాల్లో వేధింపులకు గురవుతున్నారు. అటువంటి దాడులు, వేధింపుల నుంచి రక్షణ పొందేందుకు బాలికలు, మహిళలకు అండగా అనేక చట్టాలు అమల్లో ఉన్నాయి. సమాజంలోని అసమానతలను తొలగిం చడానికి, సామాజిక సమతౌల్యాన్ని కాపాడటానికి, బాలికలను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని మహిళలకు రక్షణగా ఉన్న చట్టాలను సమర్ధంగా వినియోగించుకోగలిగితే స్త్రీశక్తిని మరే ఇతర శక్తీ అడ్డుకోలేదని ముఖ్యంగా మహిళలకు రక్షణగా ఉన్న కొన్ని ప్రత్యేక చట్టాల గురించి వివరించారు .అంతకుముందు బాలికా మేలుకో... చట్టాలు తెలుసుకో అనే నినా దంతో విద్యార్థులచే ర్యాలీ నిర్వ హించి కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ అర్బన్ -1 సూపర్వైజర్ రాజేశ్వరి అంగన్వాడీ కార్యకర్తలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిన్ను నమ్మం బాబు



హుకుంపేట : అరకు నియోజకవర్గం, హుకుంపేట మండలం, రంగశీలపంచాయతీ, బలోర్డా , ఇరుకువలస, టీతింగ్ వలస గ్రామలలో నిన్ను నమ్మం బాబు కార్యక్రమం లో అరకు నియోజకవర్గం సమన్వయకర్త చెట్టి పాల్గుణ పాల్గొనడం జరిగింది. చెట్టి పాల్గుణ గారు మాట్లాడుతూ చంద్రబాబు అధికారం కోసం ఎన్నెన్నో అబద్ధాలు చెబుతూ ప్రజల్ని మోసం చేస్తున్నారు. దౌర్జన్యానికి అక్రమాలకు అన్యాయాలకి వెన్నుపోటు తనానికి కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు గారు. అతని పరిపాలన సొంత కుటుంబానికి,టీడీపీ నాయకులకే తప్ప రాష్ట్ర ప్రజలకు ఉపయోగ పడలేదు అని చెప్పారు.15 సంవత్సరాలు చంద్రబాబు చెప్పిన మాటలు విని అందరు మోసపోయారు. ఈసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చెసుకుందాం ప్రజల పక్షాన తోడు నీడగా ఉండే నాయకత్వం అందు కుందాం. పాదయాత్రలో ఏదైతే జగనన్న వృద్ధులకుపెన్షన్ పింఛన్ 2000 చేస్తాం అని హామీ ఇచ్చారు, మూడు నెలలు ముందు పింఛన్ 2000 ఇస్తామని బాబు గారు అంటున్నారు.. ఇలాంటి దిగజారుడు రాజకీయాలను చరమగీతం పడాల్సిన అవసరం సమయం ఆసన్నమైనది కాబట్టి ఎన్నికల్లో ఓటు రూపంలో కొట్టబోయే దెబ్బ చంద్రబాబు అబ్బా అనేలా ఉండాలని కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి పెంచిన 9 నవరత్నాలను వివరించారు. వెన్నుపోటు రాజకీయాలకు సమాధి చేద్దాం... విలువలతో కూడిన రాజకీయాలకు పునాది వేద్దాం ! అందరం కలిసికట్టుగా ఉండి అభివృద్ధి సాధించుకుందాం. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గండేరు చిన్న సత్యం, మండల అధ్యక్షులు కొండబాబు, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రేగం మత్యలింగం, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి వినయ్, అరకు పార్లమెంట్ ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి కొండల రావు, అరకు పార్లమెంట్ విద్యార్థి విభాగం అధ్యక్షులు సురేష్, ఎంపిటిసీ సుశీల,మాజీ సర్పంచ్ భీమలింగేష్, బూత్ కమిటీ మేనేజర్ రామకృష్ణ,మండల్ బీసీ సెల్ కార్యదర్శి అప్పారావు, రమేష్, గ్రామ పెద్దలు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


GOVERNMENT OF PUDUCHERRY

REPUBLIC DAY 2019

Thiru ASHWANI KUMAR, I.A.S
Chief Secretary to Government

requests your presence on the occasion of

UNFURLING OF NATIONAL FLAG
by
Dr. KIRAN BEDI
Hon'ble Lieutenant Governor

at 8.30 a.m. on Saturday, the 26th January, 2019
followed by the Republic Day Parade
at Indira Gandhi Sports Complex,
Uppalam, Puducherry.

Note:
Occupy your seats before 8.00 a.m. Do not bring handbags, food packets or any baggage with you. Invitees having A/B/C/D/F/ cards may enter through the entrance of Vambakeerapalayam Road and Public may enter through the entrance of Uppalam Road.

Thiru V. NARAYANASAMY
Hon'ble Chief Minister

has kindly consented to host a TEA PARTY function
and honour Freedom Fighters in the presence of

Thiru A. ANBALAGAN
Member of Legislative Assembly

on the occasion of the Republic Day Celebrations
on Friday, the 25th January 2019 at 5.00 p.m.
at Kamban Kalaiarangam,
Lal Bahadur Shasthri Street, Puducherry.
All are requested to kindly attend and grace the occasion.

M.M.VINAYARAJ
Director
Department of Information and Publicity

Note:
Freedom Fighters are requested to bring their Pension Book / Bank Pass Book

No.22119/DIP/AD(Press)ADVT./2018-19

Released by Information and Publicity Department




Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com